1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
బుధవారం జూన్ 26, 2024 www.navatelangana.com

28న వరంగల్‌కు సీఎం రేవంత్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 28న వరంగల్ నగరానికి రానున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలతోపాటు, నగరంలోని పలు కార్యక్రమాలను సీఎం సమీక్షించనున్నట్లు తెలుస్తుంది. పరకాల నియోజకవర్గంలోని కాకతీయ మెగా టెక్స్‌టై ల్స్ పార్క్‌లో అభివృద్ధిపై టిజిఐఐసి అధికారులతో అక్కడే సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారు. హన్మ కొండ హంటర్‌రోడ్డులో నిర్మించిన 300 పడకల మెడికోవర్ ఆసుపత్రిని సీఎం ప్రారంభించనున్నారు. ఈ మేరకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుంది.

'కొప్పులరాజు'ను కలిసిన ఎంపీ కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



ఎఐసిసి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ జాతీయ కోఆర్డినేటర్ కొప్పుల రాజును వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం రాజుకు పుష్పగుచ్ఛమందించారు. లోక్‌సభలో ప్రమాణస్వీకారం చేయనున్న క్రమంలో ఎంపీ కావ్యకు రాజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం ఖర్గేకు పుష్పగుచ్ఛం అందించారు. లోక్‌సభలో ప్రమాణస్వీకారం స్వీకరించనున్న సందర్భంగా డాక్టర్ కడియం కావ్య, ఖర్గే ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఖర్గే, కావ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

జూడాల సమ్మె @ 2వ రోజు



నవతెలంగాణ-వరంగల్

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వరంగల్ ఎంజీఎం ఆవరణలో గాంధీ విగ్రహం ఎదుట జూనియర్ డాక్టర్లు(జూడా) చేపట్టిన సమ్మె రెండవ రోజు మంగళవారం కొనసాగింది. కేఎంసీ నుండి ఎంజీఎం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వైద్యారోగ్య శాఖ మంత్రి, డీఎంఈతో చర్చలు విఫలం అయ్యాయని అన్నారు. యధాతధంగా జూడల సమ్మె కొనసాగుతుందన్నారు. కొన్ని సమస్యల పరి ష్కారానికి సర్కార్ సానుకూలంగా స్పందించి ఎనిమిది సమస్యల్లో మొదటిది ఉపకార వేతనాలు సోమవారం బడ్జెట్ విడుదల చేశారని తెలిపారు. గత మూడు నెలల నుండి రెండు కోట్ల బడ్జెట్ విడుదల చేసామంటూ గొప్పలు చెప్పినా ఇప్పటి వరకు దాని గురించి మాట్లాడిన వారే కరువయ్యారని అన్నారు. టెండర్లు పిలిచి రోడ్డుకు శంకుస్థాపన అయ్యేవరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. అలాగే అత్యవసర వైద్య సేవలు కొనసాగుతాయని అన్నారు. పాత మెడికల్ కాలేజీలో అన్ని భవనాలు శిథిలం అయ్యాయని అన్నారు. పాత భవనంలోనే ఎంబీబీఎస్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 200మంది ఉంటున్నారని, ఎప్పుడూ పైనుంచి పెంకులు పడుతాయోననే భయంతో ఉంటున్నారని అన్నారు. వర్షాకాలంలో మాత్రం రూమ్‌లోకి వర్షం నీరు వస్తున్నాయని అన్నారు. ఈ డిమాండ్స్ అన్ని పూర్తి స్థాయిలో నెరవేరే వరకు సమ్మె కొనసాగిస్తామనిన్నారు. ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలం అయ్యాయని, 8 డిమాండ్లు నెరవేరేవరకు, రోడ్ల శంకుస్థాపన జరిగే వరకు జూనియర్ డాక్టర్ల నిరవధిక సమ్మె కొనసాగుతుందని అన్నారు.

రైతు అభ్యున్నతి కోసమే 'రైతు నేస్తం'

వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రైతుల అభ్యున్నతి కోసమే రాష్ట్ర ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం వర్ధన్నపేట రైతు వేదిక నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రైతులనుద్దేశించి మాట్లాడుతూ నేరుగా రైతుల వద్దకు వెళ్లి పంట సాగులో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకొని పరిష్కరించాలనే రైతు నేస్తానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ నేపథ్యంలోనే రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్‌ను అనుసంధానం చేసి రైతులకు శాస్త్రీ, సాంకేతిక పరిజ్ఞానంపై విస్తృత అవగాహన కల్పించడానికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ కలెక్టర్ మాట్లాడుతూ... వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు, ఆవిష్కరణలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడం కొరకు ప్రతి మంగళవారం, శుక్రవారం విస్తరణాధికారులు, రైతులతో రైతునేస్తం పేరిట రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రైతులు వ్యవసాయ రంగంతోపాటు అనుబంధంగా చేపలు, పాడి పశువులు పెంపకం వంటివి చేపట్టాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందేలా రైతులు నూతన పద్ధతులు, విధానాలను అలవాటు చేసుకోవాలన్నారు. పంటల బీమా ద్వారా రైతులకు మొక్క నాటిన నాటి నుండి కోత కోసుకునే వరకు మధ్య కాలంలో ఏదైనా విపత్తు జరిగితే పెట్టుబడి ఈ పథకం కింద అందుతుందన్నారు. శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా సలహాలు తీసుకుని కొత్త పద్ధతులను తెలుసుకొని తక్కువ పెట్టుబడి, ఎక్కువ లాభం ఆర్జించేలా కృషి చేయాలన్నారు. వ్యవసాయాధికారులు రైతులకు అందుబాటులో వుంది వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. వరంగల్ కలెక్టర్‌తోపాటు జిల్లా వ్యవసాయాధికారి ఉషా దయాళ్, శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు హాజరయ్యారు.

మహిళా శక్తి పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి

వరంగల్ : మహిళా శక్తి పథకాన్ని జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో సెర్ప్, స్త్రీనిధి సిబ్బందికి మహిళా శక్తి కార్యక్రమం అమలుపై జరిగిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సభ్యులకు మరింత చేయూత ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నదని అన్నారు. ఈ పథకం కింద గ్రామ సమాఖ్య లోని సంఘాలకు కోటి రూపాయల వరకు వడ్డీ లేని రుణాలను అందజేయడంతో పాటు ఎస్‌హెచ్‌జి మహిళలకు రూ.5లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి ఉత్పత్తి అయిన సరుకులు మార్కెటింగ్‌కు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం పథకం లక్ష్యమన్నారు. జిల్లాలో 2024- 25కి 9వేల13మంది మహిళా సంఘాల సభ్యులకు రూ.93 కోట్ల 80 లక్షల విలువైన కార్యాచరణ ప్రణాళిక చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళల ఆర్థిక శక్తిని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా శక్తి పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని సూచించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి కౌసల్యాదేవి, అదనపు డిఆర్డీఓ రేణుక, జిల్లా పరిశ్రమల అధికారి నర్సింహ మూర్తి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్‌రావు, ఈడీఎం రాజ్ కు మార్ తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వద్దు

అదనపు డీసీపీ సురేష్‌కుమార్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వ్యక్తిగత భద్రతా సిబ్బంది తమ విధుల్లో అలసత్వం వహించొద్దని అదనపు డీసీపీ సురేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం వరంగల్ పోలిస్ కమిషనరేట్‌లో వ్యక్తిగత సిబ్బందికి ఒకరోజు శిక్షణా తరగతులను రాష్ట్ర సెక్యూరిటీ వింగ్ ప్రధాన కార్యాలయానికి చెందిన వరంగల్ పోలిసు కమిషనరేట్ పర్సనల్ సెక్యూరిటీ వింగ్ ఇన్‌ఛార్జి డిఎస్పీ నర్సిరెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ మాట్లాడుతూ పిఎస్ఓ భద్రత కల్పిస్తున్న వ్యక్తులకు శత్రువుల నుండి ఎలాంటి ప్రాణాపాయం లేకుండా సురక్షితంగా పరిరక్షించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై సంబంధిత విభాగం అధికారులు వ్యక్తిగత భద్రతా సిబ్బందికి వివరించారు. ఈ శత్రువులకు ఎలాంటి అవకాశం కల్పించిన భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, ఇలాంటి ప్రమాదాల నివారణకై భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.

యోగా గురువు పోశాల శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే సన్మానం

నవతెలంగాణ - పర్వతగిరి

హనుమకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం వర్ధన్నపేట మండల పరిధి ఇల్లంద గ్రామానికి చెందిన ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్ యోగాలో అందిస్తున్న సేవలను గుర్తించి వరల్డ్ రికార్డ్ యూనియన్ సంస్థ వారు యోగాలో వరల్డ్ రికార్డు సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు యోగా గురువు శ్రీనివాస్‌ను మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా సుమారు 160 గ్రామాలలో 2,50,000 మందికి యోగాలో శిక్షణ ఇస్తూ అనేక సామాజిక, సాంఘిక కార్యక్రమాలలో విశేష కృషి చేసిన శ్రీనివాస్ అభినందనీయుడని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం తరఫున ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో యోగ విద్యను అందించాలని శ్రీనివాస్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మాజీ జెడ్పిటిసి కమ్మగోని ప్రభాకర్ గౌడ్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు ను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ ఎఫెక్ట్

నవతెలంగాణ - పర్వతగిరి

మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ పరిధిలోని ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డ్ రైతులకు, ప్రజలకు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో 'డంపింగ్ యార్డ్‌ను వేరే చోటికి మార్చాలి' అనే శీర్షికన నవతెలంగాణ దిన పత్రికలో కథనం ప్రచురితమైంది. మంగళవారం మండల అభివృద్ధి అధికారులు వెంటనే స్పందించి పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ ఎం శంకర్ నాయక్ మాట్లాడారు. డంపింగ్ యార్డ్‌ను వేరే చోటికి మార్చుటకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. బైరాన్ కుంట వద్దగల పర్వతాల శివాలయం గుట్ట వెనుక స్థలాన్ని పరిశీలించి అక్కడికివెళ్లేందుకు దారి ఏర్పాటుకు మొరం పోసి మరమ్మతులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సాల్లూరి రఘు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి : వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

నవతెలంగాణ - పర్వతగిరి



నిరుపేద కుటుంబాల్లో జన్మించిన ఆడపడుచులకు కల్యాణలక్ష్మి అండగా ఉంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట క్యాంప్ కార్యాలయంలో మంగళవారం వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు, ఖిలావరంగల్ మండలాల పరిధి వివిధ గ్రామాలకు చెందిన 63 మంది అర్హులైన లబ్ధి దారులకు రూ.63లక్షల7వేల308 విలువైన కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

గిరిజన బాలికల పాఠశాలను తనిఖీ

వర్ధన్నపేట మండల పరిధి పలు గ్రామాల్లో పర్యటన సందర్భంగా రోడ్డు మార్గంలో వెళ్తు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆకస్మికంగా ప్రభుత్వ గిరిజన బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల స్థితిగతులను, తరగతి గదులను, విద్యార్థుల భోజనశాలను పరిశీలించారు. అనంతరం బాలికలకు మరింత మెరుగైన విద్యను అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే పదవ తరగతి బాలికలతో మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్‌లో రాణించాలన్నారు. ఒకసారి పరీక్షలలో తప్పితే మరల ప్రయత్నించాలని, ఆత్మహత్యల దృష్టికి పోవద్దని తెలిపారు. టీపీసీసీ లీగల్ వైస్ చైర్మెన్ నిమ్మాని శేఖర్‌రావు, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, ఏకలవ్య చైర్మన్ రాయపురం సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

వర్ధన్నపేట మండల పరిధి దమ్మన్నపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన నూతనగంటి వెంకటయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరబోయిన రాజు, ఎన్ఎస్‌యుఐ అసెంబ్లీ ప్రెసిడెంట్ రాకేష్ యాదవ్, నాయకులు బక్కతట్ల లింగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

కాశిబుగ్గ : ఆరోగ్య సమస్యతో రెండు కాళ్లు కోల్పోయిన మామిండ్ల చంద్రయ్యకు అండగా ఉంటామని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హామీ ఇచ్చారు. మంగళవారం 14వ డివిజన్ పరిధి ఎస్టీ ఆర్‌నగర్‌కు చెందిన మామిళ్ల చంద్రయ్యను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ వర్కర్స్ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అడువ మహేష్ పరామర్శించారు. రెండు సంవత్సరాల క్రితం ఎడమ కాలు కోల్పోయిన చంద్రయ్య ఇటీవల కుడి కాలుకు కూడా ఇన్ఫెక్షన్ కావడంతో వైద్యులు రెండో కాలు తొలగించారు. దీంతోతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. విషయాన్ని అడప మహేష్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి చంద్రయ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. పార్టీ నాయకులు ఈర్ల రాజేందర్, పిట్ట నగేష్, ఓర్సు అంజయ్య, ఉబిది సారంగం, కస్తూరి భరత్, సుధీర్ ఉన్నారు.

రైతుల అభ్యున్నతి కోసమే రైతు నేస్తం

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



నవతెలంగాణ - ములుగు

రైతుల అభ్యున్నతి కోసం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా విత్తనాల ఎంపికపై రైతులకు అవగాహన కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, వ్యవసాయ శాఖ ఛైర్మెన్ డైరెక్టర్ హైదరాబాద్ జి చెన్నారెడ్డితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రం లోని రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ చంద్ర తో కలిసి పాల్గొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వానాకాలం సీజన్ ప్రారంభం లో రైతుకు విత్తనాల ఎంపికలో జాగ్రత్త వహించాలని అన్నారు. స్థానిక వ్యవసాయ అధికారులు రైతు వేదికలలో విత్తనాల ఎంపిక పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రైతు భరోసా, రుణమాఫీ పై అవగాహన కల్పించాలని, రైతుల అభిప్రాయాలు, సలహాలు, సూచనలు స్వీకరించాలని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ స్థానిక రైతుల నుంచి రైతు భరోసా, రుణమాఫీ పై వారి సలహాలను, సూచనలు రాత పూర్వకంగా స్వీకరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఏడి శ్రీపాల్, వ్యవసాయ అధికారి సంతోష్, వెంకటాపురం వ్యవసాయ అధికారి కల్యాణి, గోవిందరావుపేట వ్యవసాయ అధికారి జితేందర్‌రెడ్డి, ములుగు, వెంకటపూర్, గోవిందరావుపేట్ మండల ఏఈఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులు అమ్మితే చర్యలు : ఎస్ఐ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వ నిషేధిత మత్తుపదార్థాలైన గుట్కాలు పొగాకు ఉత్పత్తులు అమ్మితే చట్టారీత్యా చర్యలు తప్పవని పస్రా ఎస్ఐ ఏ కమలాకర్ అన్నారు. మంగళవారం మండలంలో నిషేధిత గుట్కాల అమ్మకాలపై పసర పోలీసులు ఉక్కు పాదం మోపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు పస్రా గ్రామంలోని వివిధ షాపుల్లో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. శ్రీయ కిరాణంలో సుమారు రూ.2525 విలువ చేసే నిషేధిత అంబర్ పాకెట్స్ లభ్యంమయ్యాయి. వాటిని స్వాధీనం చేసుకోవడంతోపాటు షాప్ యజమాని శ్రీనాథ్‌పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎవరైనా గుట్కాలు విక్రయిస్తున్నారని తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పనులు నాణ్యతతో చేపట్టాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల రైతాంగానికి కలప తరువు లాంటి లక్నవరం చెరువు తూముల మరమ్మతులను నాణ్యతతో చేపట్టాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ బృందం లక్నవరం చెరువు తూము మరమ్మతు పనుల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... లక్నవరం చెరువు మరమ్మత్తుల కోసం రూ.22 లక్షలు మంజూరయ్యాయని, పనులు ప్రారంభించామన్నారు. కానీ, తూము లోపలి భాగంలో పనులు మొదలు కాలేదని దానికి సం బంధించిన స్పెషలిస్టు తమిళనాడు నుండి వచ్చినట్టు చెప్పారు. ఇటీవల కురిసిన వర్షాలకు మరల చెరువులోకి నీరు వచ్చిందని, పనులు నిలిచిపోయే అవకాశం ఉన్నదన్నారు. అధికారులు నిర్లక్ష్యం వల్ల పనులు ఆలస్యం అవుతున్నాయని అన్నారు. చెరువు నీరు నీరు వదిలేటప్పుడు వద్దని రైతు ప్రతినిధుల మొరపెట్టుకున్నా వినలేదన్నారు. నీరు మొత్తం వదిలిపెట్టి 20 రోజులు గడుస్తున్నా పనులు పూర్తి కాలేదని అన్నారు. ఐబీ అధికారులు దగ్గరుండి పనులు పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి, పొదిళ్ల చిట్టిబాబు ,మండల నాయ కులు గుండు రామస్వామి, కట్ట వెంకటేశ్వరరావు ,కడారి నాగరాజు, కన్నోజు సదానందం పిఏసిఎస్ డైరెక్టర్ పాల్గొన్నారు



రుణమాఫీ చరిత్రలో నిలిచిపోతుంది

పీఏసీఎస్ చైర్మెన్ పులి సంపత్‌గౌడ్

నవతెలంగాణ -తాడ్వాయి

ఏకకాలంలో రూ.2లక్షల రైతు రుణమాఫీ దేశ చరిత్రలో నిలిచిపోతుందని, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అంటే రైతుల పక్షపాతి అని అన్నారు. ప్రజల, రైతుల, ఉద్యోగుల, నిరుద్యోగుల, కార్మికుల, కర్షకుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షులు బత్తిని రాజు గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ యానాలసిద్దిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటాపూర్ మాజీ సర్పంచ్ లంజపల్లి నరసయ్య ,తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ తోనే రైతు సంక్షేమం సాధ్యం

ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య

నవతెలంగాణ - పర్వతగిరి

రైతు సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య అన్నారు. వర్ధన్నపేట పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు రుణ మాఫీ పై ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంతో రైతుల కళ్ళలో ఆనందం కలిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి,రైతుల పట్ల ఇచ్చిన మాటకు కట్టుబడే విధానాల పట్ల ఎంతటి చిత్త శుద్ధి ఉంటుందో ప్రతిపక్ష నేతలు గుర్తించి కాంగ్రెస్ పార్టీ పై బురద చల్లె ప్రయత్నం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల టౌన్ ప్రసిడెంట్ చేరుపెల్లి బాబు, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా నాయకులు బంగారు సదానందం,ఎర్ర శ్రీకాంత్, బీసీ సెల్ జిల్లా నాయకులు శివరాత్రి వెంకటనర్సు పాల్గొన్నారు.

నేడు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ దినోత్సవ ర్యాలీ

జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన

నవతెలంగాణ - ములుగు

నేడు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ దినోత్సవం నేపథ్యంలో జిల్లా ఏరియా ఆసుపత్రి నుంచి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన మంగళవారం ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ దినోత్సవం " సాక్ష్యం స్పష్టంగా ఉంది... నివారణ పెట్టుబడి" అనే ఇతివృత్తంతో నేడు ఉదయం 11 గంటలకు ఏరియా ఆసుపత్రి నుంచి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.(ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

సంక్షేమ పథకాలు అమలు కాంగ్రెస్ తోనే సాధ్యం

పర్వతగిరి మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్

నవతెలంగాణ - పర్వతగిరి

సంక్షేమ పథకాలు అమలు కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని పర్వతగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. వర్ధన్నపేటలో మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ప్రజా పాలనలో సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ప్రజలకు వర్ధన్నపేట శాసనసభ్యుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి జెడ్పి కోఆప్షన్ సర్వర్, ఎస్సీ సెల్ నాయకులు చల్లా వెంకన్న, ఇస్లావత్ తండా సర్పంచ్ రమేష్, జంగ సాంబయ్య, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.



అధికారులు సమన్వయంతో పని చేయాలి

మండల ప్రత్యేక అధికారి అప్పయ్య

నవతెలంగాణ -తాడ్వాయి

మండల అభివృద్ధి కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో సుమన వాణితో వివిధ శాఖల అధికారులతో కలిసి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో కలిసి కృషి చేయాలన్నారు. విద్య, వైద్యం, పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సాగు, తాగునీరు, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. విధుల పట్ల అశ్రద్ధ వహిస్తే సహించేది లేదని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి పరిశీలించారు. వైద్యులు సమయపాలన పాటించాలని ప్రతి ఒక్కరికి వైద్యం అందలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో సుమన వాణి, ఎడ్యుకేషనల్ నోడల్ ఆఫీసర్ రేగ కేశ్వరావు, ఎంపీఓ శ్రీధర్ రావు, ప్రాథమిక కేంద్రాల వైద్యాధికారులు, పంచాయతీ సెక్రటరీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ప్రకటించాలి'

నవతెలంగాణ-వాజేడు

ప్రభుత్వం తీసుకొచ్చిన జనరల్ డీఎస్సీని తక్షణమే రద్దు చేసి ఆదివాసులకు ప్రత్యేక డీఎస్సి ప్రకటించాలని తెలంగాణ భూమి పుత్ర ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనం రామచంద్ర రావు డిమాండ్ చేశారు. వాజేడు మండల కేంద్రంలో మంగళవారంమద్ద నర్సింహులు అధ్యక్షతన జరిగిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీవో నెంబర్ 3, ప్రభుత్వ శాఖల 29 జీవోలను కలిపి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఐటీడీల ద్వారా బ్యాక్లాగ్ పోస్టులను ఆదివాసి నిరుద్యోగులతో భర్తీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పూణెం సాయి చరణ్, కోరం సందీప్, పీర్ల సాయికుమార్, జాక నాగబాబు,గుర్రపు సాయి, గుండెపు రాజు, మడకం గణేష్, మడకం అభిషేక్,యాలం నితిన్, యాలం కిరణ్, పాల్గొన్నారు.

రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - ములుగు



ములుగు మండలం మల్లంపల్లి సబ్ స్టేషన్ పరిధి మామిడిరేవుతండా గ్రామంలో మంగళవారం విద్యుత్ షాక్‌తో గుగులోత్ బాలరాజ్ (35) మృతిచెందాడు. దీనికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని, బాధిత కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియాతోపాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సీపీఐ(ఎం) ములుగు మండల కార్యదర్శి ఎండీ గఫూర్ పాషా, టౌన్ కార్యదర్శి కొర్ర రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన తండాల్లో 11కేవీ వైర్ గ్రామంలోకి వెళ్లే వైర్లకు ఆనుకొని ఉండడం వల్లే విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందాడని ఆరోపించారు. తండాల్లో ట్రాన్స్‌ఫార్మర్లకు ఆన్ ఆఫ్ సౌక ర్యం లేదని, విద్యుత్ అధికారులు మారుమూల తండాలు, పల్లె ప్రాంతాలను పట్టించుకోవడం లేదని అన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పోరిక గోవిందనాయక్, మాజీ సర్పంచి గుగులోతు తిరుపతి,సిపిఎం పార్టీ నాయకులు, రత్నం ప్రవీణ్, గూగులోతు రమేష్, జన్ను దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కృషి : కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికల ద్వారా రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమ అభివద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రైతుల సమస్యలను ,సూచనలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం రైతు సంక్షేమం దిశలో పనిచేస్తుందన్నారు. రైతునేస్తం ద్వారా రైతుసాగు బడికి రైతునేస్తం ఎంతో ఉపయోగ ఉంటుందని తెలిపారు .రైతులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను తప్పకుండా వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వారి సంక్షేమ అభివద్ధికి పాటుపడాలన్నారు.ఆధునిక పద్ధతులను రైతునేస్తం ద్వారా సంబంధిత అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం రైతులు ప్రభుత్వ అందిస్తున్న రైతు రుణమాఫీ రైతుబంధు విధివిధానాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని మమతనగర్ నాలా పనులను సందర్శించి అధికారులకు తగు సూచనలు చేశారు.

రాబోయే వర్షాకాల సీజన్లో కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే పనుల ను పూర్తిచేయాలని, పనుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికగుప్తా, అధికారులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం నీడన ఆత్మకూరు పెద్దచెరువు

- నీటిపారుదల శాఖ అధికారుల పర్యవేక్షణ కరువు
- ఆందోళనలో ఆయకట్టు రైతులు





నవతెలంగాణ-ఆత్మకూర్

వర్షాకాలం వచ్చి దాదాపు నెల కావస్తున్నా ఐబీ అధికారులు మండలంలోని ఆయా గ్రామాల్లోని చెరువు కట్టలు, తూములు పరిశీలించి పరిరక్షణకు చర్యలు తీసుకోవాల్సిన సమయంలో (ఐబి) అధికారులు నిమ్మకునీరెత్తి వ్యవహరించడంపై వారిపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. అడపాదడపా పడుతున్న వర్షాలకు వచ్చిన నీరువచ్చినట్లు తూముల గుండా బయటకు వెళ్తున్నా ఐబి అధికారులకు పట్టడం లేదు. అసలు ఆత్మకూర్ మండలంలో చెరువుల వెంబడి చెరువు శిఖం భూములుకబ్జాకు గురైన చెరువుల్లో అక్రమంగా మొరంమట్టి నిబంధనలకు విరుద్ధంగా తరలించినా, చెరువులకు తూములు పాడైపోయిన ఐబి అధికారులకు పట్టడం లేదని ఆశాఖ పనితీరు పూర్తిగా అధ్వాన్నంగా తయారైందని వివిధ గ్రామాల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు అధికారులు ఉన్నట్లా లేనట్లని మామూళ్ల మత్తులో తూలుతున్నట్లుగా ఆరోపిస్తున్నారు. ఆత్మకూరు పెద్ద చెరువు మిషన్ కాకతీయ పథకంలో చేపట్టిన పనులు నాణ్యతలోపం ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. గత ఏడాది భారీవర్షాలకు పలుచోట్ల చెరువుకట్ట కోతకు గురై ప్రమా దపుటంచుల్లో ఉంది. గత రెండేళ్లుగా చెరువులోని తూముల షట్టర్లు పనిచేయకుండా పాడైపోయాయి. షట్టర్‌రేకు తూములో కూరుకుపోయినా ఇరిగేషన్ అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదని రైతులు తీవ్రంగా మండిపడుతున్నారు.

చెరువులోని నీరుకాపాడేందుకు నీరడీలు రైతుల పక్షాన కష్టపడి సంచుల్లో మట్టి,ఇసుక నింపి సాగునీరు వృథాగా బయటకు వెళ్లకుండా అడ్డుకట్టగా వేస్తే ఎండాకాలంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఇసుక సంచులను తొలగించి సాగునీరును వధాగా బయటకి వెళ్లేలా వ్యవహరించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవడంలో ఐబి అధికా రులు విఫలమయ్యారని ఆరోపణలున్నాయి. ఈ విషయాన్ని పలుమార్లు రైతులు ఐబి అధికారుల దష్టికి తీసుకువచ్చిన ఫలితం లేదని వారు వాపోయారు. చెరువుల వద్ద ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షణ చేయకుండా నెలనెలా లక్షల్లో జీతాలు తీసుకొని రైతులకు తీవ్ర అన్యాయం తలపెడుతున్నారని పలు గ్రామాల ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద చెరువు నీరు వధా కాకుంటే తమకు రెండు పంటలు పండే వని అయాకట్టు రైతులు తెలిపారు.

చెరువు శిఖం భూములు కబ్జాకు గురైన, చెరువులో అక్రమ మురమ్మట్టి దందా కొనసాగినా పట్టించుకోక పోవడంపై ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి ఆత్మకూరు పెద్ద చెరువు వృథా అవుతున్న సాగు నీరును నిల్వ ఉండేలా చర్యలు చేపట్టాలని వివిధ గ్రామాల ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

వెంటనే చెరువు మరమ్మతు చేపట్టాలి



ఆత్మకూరులోని పెద్ద చెరు వు కట్ట ధ్వంసమైంది చెరువులో నీరు నిల్వ ఉండే పరిస్థితి లేకుం డా పోయింది. అలాగే చెరువు కున్న తూములు ధ్వంసమై నీరు వృథాగా పోతుంది వెంటనే ఐబి అధికారులు చెరువుకట్ట, తూములు మరమ్మతు చేయాలి.

– రేవూరి జయపాల్ రెడ్డి, ఆత్మకూరు రైతు

చెరువులపై ఐబీ అధికారుల పర్యవేక్షణ కరువు



మండలంలోని ఆయా గ్రామాల్లో ఉ న్న చెరువులపై ఐబీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో చెరువు శిఖం భూములు కబ్జాకు గురవుతున్నాయి. కొందరు వ్యక్తులు చెరువులో ఇష్టారీతిన అక్రమంగా తవ్వుతూ మొరం, మట్టిదందా చేసుకుంటూ డబ్బులు దండుకుంటటూ చెరువులను ధ్వం సం చేస్తున్నారు. వెంటనే ఐబీఅధికారులు చెరువులపై పర్యవేక్షణ జరిపి చెరువు సుఖం భూము కబ్జాలను అక్రమ మట్టి దందాలను ఆపాలని, చెరువు లపై నిరంతరం పరివేక్షణ చేయాలని పోరెడ్డి రమణారెడ్డి డిమాండ్ చేశారు.

– పోరెడ్డి రమణారెడ్డి, గూడెప్పాడ్ రైతు

27న కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య



నవతెలంగాణ-పరకాల

మున్సిపల్ కార్మికుల వేతనాన్ని నూతన పీఆర్‌సీ ద్వారా రూ.26 వేలకు పెంచాలనే ప్రధాన డిమాండ్‌తో ఈనెల 27న జిల్లా కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నా కార్యక్రమానికి మున్సిపల్ పారిశుధ్య కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులతో ధర్నా చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 70 వేల మంది మున్సిపల్ కార్మికులు పట్టణాలు, నగరంలో అనేక సేవలు అందిస్తున్నారని నిత్యం శ్రమిస్తూ అతితక్కువ వేతనాలు పొందుతూ ప్రజల ఆరోగ్యాల ను కాపాడుతున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులను గత పాలకులు ప్రభుత్వం పట్టించుకోకుండా వెట్టిచాకిరి చేయిస్తూ ఆర్థిక దోపిడి చేసిందని విమర్శించారు. కార్మికులకు ద్రోహం చేసిన గత ప్రభుత్వాన్ని అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని తీసుకొచ్చేలా జరిగిందన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వం నూతన పీఆర్‌సీలో రూ.26 వేలు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్మికులు మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఏర్పాటుకు అధికారుల మార్కింగ్



నవతెలంగాణ-పరకాల

పట్టణంలోని మమత నగర్‌లో కాలనీవాసుల సౌకర్యం కొరకు రోడ్డు ఏర్పాటుకు మంగళవారం స్థానిక అధికారులు మార్కింగ్ చేశారు. ఈ సందర్భంగా సంబంధిత జిల్లా అధికారి ఏడి ప్రభాకర్ మాట్లాడుతూ దామర చెరువు మత్తడి, డ్రైనేజీ వెళ్ళుటకు కల్వర్టు నిర్మాణం జరుగుతున్న తరుణంలో రహదారిలేక స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే దష్టికి వెళ్లడంతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించి వెంటనే పనులు చేపట్టేలా ఆదేశించడంతో అధికారులు పట్టణంలోని మమత నగర్కు చేరుకొని హద్దా రాస్తాతో రోడ్డు ఏర్పాటుకు ఇరువైపులా రోడ్ల ఏర్పాటుకు మార్కింగ్ చేసి తీర్మానించి స్థానిక ప్రజలకు వర్షాకాలంలో ఎలాంటి సమస్యలు రాకుండా తగు చర్యలు చేపట్టారు? ఆర్డీఓనారాయణ, తహశీల్దార్ వెంకటభాస్కర్ మున్సిపల్ కమిషనర్ నరసింహ, ఇరిగేషన్‌శాఖ అధికారి విన్సెంట్ బాబు, టౌన్ ప్లానింగ్ భూ సర్వేయర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-శాయంపేట

స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాల కోసం ఆసక్తిగల విద్యార్థులు శాయంపేట ఎంఆర్‌సీలో దరఖాస్తు చేసుకోవాలని ఇన్చార్జి ఎంఈఓ రమాదేవి మంగళవారం తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించే హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్ నందు 4వ తరగతి ప్రవేశాల కోసం మండలస్థాయి ఎంపికలు ఈనెల 27న నిర్వహించి, ఎంపికైన విద్యార్థులను జిల్లా, రాష్ట్రస్థాయిలో జరుగు ఎంపిక పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. 8 నుండి 9 ఏళ్లలోపు 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ఆసక్తిగల విద్యార్థులు శాయంపేట ఎంఆర్‌సి భవనంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ కోసం విద్యార్థులు లేటెస్ట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో, 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, ఒరిజినల్, జిరాక్స్, ఆధార్ కార్డ్, కమ్యూనిటీ సర్టిఫికెట్లు ఎమ్మార్సీ భవనంలో అందించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గీత ను సంప్రదించాలని ఎంఈఓ రమాదేవి తెలిపారు.

పురుగుల మందుతాగి వృద్ధురాలి మృతి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎదురింటి వారు దూషించడంతో మనస్థాపం చెందిన ఓ వృద్ధురాలు జీవితంపై విరక్తి చెందిన పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతిచెందింది. వివరాల్లోకి వెళితే మండలంలోని దండేపల్లికి చెందిన కింసారపు బొందమ్మ (60) అనే వృద్ధురాలికి ఇంటి ముందు నివాసం ఉండేవారితో మాటామాటా పెరిగి ధూషించారు. దీంతో అవమానభారంతో బొందమ్మ క్రిమిసంహారక మందు సేవించగా గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్సపొందుతూ మంగళవారం మృతి చెందింది. మృతురాలి కోడలు సంధ్యా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోదారిరాజకుమార్ తెలిపారు. మృతురాలికి కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా బంక సరళ



నవతెలంగాణ-హసన్‌పర్తి

కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా బంక సరళతో పాటు, హసన్‌పర్తి మండల ఉపాధ్యక్షురాలిగా బత్తుల స్వాతిని నియమిస్తూ ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు సుబేదారి ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో ఉత్తర్వుల కాపీని అందజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నర్సింహారెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, పీఏసీఎస్ చైర్మన్ బిల్లా ఉదయ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జోరిక పూల, 65వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అయ్యల రాంరెడ్డి, సౌరం చరణ్ తేజ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నాగర్ల పరామర్శ

ఆత్మకూరు : ఆత్మకూరు మార్కెట్ మాజీ చైర్మన్ బొల్లబోయిన రవి యాదవ్ తల్లి బొల్లబోయిన కేతమ్మ మంగళవారం మృతిచెందగా రైతురుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అక్కంపేటలో పార్థీవ దేహానికి పూల మాలవేసి నివాళులర్పించి కుటుం బ సభ్యులను ఓదార్చారు.

కిట్స్‌లో ముగిసిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2024



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలోని ఇండోర్ స్టేడియంలో మూడురోజుల పాటు నిర్వహించే వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2024 పోటీలు మంగళవారం ఘనంగా ముగిసాయి. ఈ ముగింపు సందర్భంగా బాలురు, బాలికలు, పురుషులు, మహిళల కోసం నిర్వహించిన పోటీలలో విజేతలకు, రన్నర్‌లకు ముఖ్యఅతిథి వరంగల్ క్లబ్ కార్యదర్శి యం.రవీందర్‌రెడ్డి చేతులమీదుగా అందజేశారు. బాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్‌తెలంగాణకి అనుబంధంగా ఉన్న వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ 2023 మే 25 నుంచి 27వ తేదీలలో మూడురోజుల పాటు 'బాలురు, బాలికలు, పురుషులు, మహిళల కోసం వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ టోర్న మెంట్-2024'ను కిట్స్ క్యాంపస్‌లోని ఇండోర్ స్టేడియంలో విజయవంతంగా నిర్వహించినట్లు కిట్స్ జనరల్ సెక్రటరి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ పింగిళి రమేష్‌రెడ్డి తెలిపారు. ఈ ముగింపు వేడుకల్లో ముఖ్యఅతిథి వరంగల్ క్లబ్ కార్యదర్శి యం.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ యువత తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నిత్యం క్రీడలు ఆడేందుకు మక్కువ కలిగి ఉండాలని సూచించారు.

గౌరవ అతిథిగా విచ్చేసిన టాస్క్ ఫోర్స్, ఏసీపీ డాక్టర్ ఎం.జితేందర్ రెడ్డి మాట్లాడుతూ 20 ఏళ్లుగా వర్ధమాన క్రీడాకారులు తమ ప్రతిభను కనబర్చేందుకు బ్యాడ్మింటన్ సంఘం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. ఆటలలో గెలవడం, ఓడిపోవడం ముఖ్యం కాదని చురుకుగా పాల్గొనడం చాలా ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ బిఎటి, డబ్ల్యుడిబిఎ జనరల్ సెక్రటరీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, కిట్స్ వరంగల్ ప్రొఫెసర్ పి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రాక్టీస్ లేకుండా క్రీడాకారుడు సాధించేది ఏమీ లేదన్నారు. క్రమశిక్షణతో కూడిన కషితో నిరంతర ప్రయత్నాలు గ్రాండ్‌సక్సెస్‌కు మార్గదర్శకమన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా టోర్నీలో 230 మంది క్రీడాకారులు చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతున్నట్లు చెప్పారు. మిగిలిన రాష్ట్ర స్థాయి క్రీడలు తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో జరుగుతాయన్నారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కోశాధికారి డి.నాగకిషన్, ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్.మోహన్‌రావు, సభ్యులు పి.వెంకటేశ్వరరావు, ఫిజికల్ ఎడ్యుకేషన్‌హెడ్, డాక్టర్ ఎం. శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ ప్రసాద్, జి.కిషోర్, భాస్కర్, కృష్ణవేణి, బేబి శైలజ, శ్యామ్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరాచారి, 230 మంది క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సోషల్ వెల్ఫేర్ హాస్టల్ భవనాన్ని నిర్మించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్



నవతెలంగాణ-పరకాల

పట్టణంలో ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ భవనాన్ని విద్యార్థులకు నిర్మించేలా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని నూతన మున్సిపాలిటీ కార్యాలయం ప్రక్కన ఐదెకరాల ప్రభుత్వ స్థలంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు ప్లేకార్డ్స్‌తో నిరసన తెలుపుతూ మాట్లాడుతూ గత పాలకులు ఈ ఐదెకరాల భూమిని డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కేటాయించినా అనివార్య కారణాలతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోని డిగ్రీ కళాశాల ఏర్పాటుకు శంకుస్థాపన పూజా కార్యక్రమాలు చేపట్టారు. నాటినుండి ఆ స్థలం ప్రభుత్వ స్థలంగానే పరిగణింపబడినప్పటికీ ఖాళీ ప్రదేశంగానే ఉందన్నారు. పట్టణంలో నిరుపేద ఎస్సీ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న తరుణంలో ప్రభుత్వ భవనాలు, సరైన సౌకర్యాలు లేక తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ స్థలంలో ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ భవనాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఈశ్వర్, ప్రశాంత్, ప్రేమ్, సాయి, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

కేయూలో విద్యార్థుల శ్రమదానం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలన మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులు, పరిశోధకులు శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు ప్రొఫెసర్ తోపుచర్ల యాద గిరిరావు, డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్ చీకటి శ్రీను, డాక్టర్ ఉమా శంకర్, డాక్టర్ మోహన్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

మామను చంపిన అల్లునికి యావజ్జీవ జైలుశిక్ష

నవతెలంగాణ-హసన్‌పర్తి

బిడ్డను ఇచ్చిన మామను కడతేర్చిన అల్లునికి యావజ్జీవ జైలు శిక్ష విధిస్తూ హనుమకొండ అదనపు జిల్లాకోర్టు న్యాయమూర్తి అపర్ణదేవి మంగళవారం తీర్పు వెలువరించారు. కేసు పూర్వాపరాల ప్రకారం హసన్ పర్తి గ్రామానికి చెందిన నిందితుడు పోతరాజు వెంకటేష్‌కు నడికూడ మండలం కంటాత్మకూర్ గ్రామానికి చెందిన మతుడు జక్క ఎల్లయ్య కూతురు స్వాతితో 2013లో పెళ్లి జరిగింది. వీరికి ఒక కుమారుడు. మెడికల్ షాప్‌లో పనిచేసే నిందితుడు వెంకటేష్ తాగుడుకు బానిసకావడంతో పనిలో నుండి తొలగించారు. ఈ క్రమంలో భార్యాభర్తల మధ్య అనేక కలహాలు చోటు చేసుకున్నాయి. 6 వ తేదీ అక్టోబర్ 2020 సంవత్సరంలో తన ఇంటికి వచ్చిన మామ ఎల్లయ్యను మందు తాగుదామని నమ్మించిన వెంకటేష్ స్థానిక పెద్ద చెరువు సమీపానికి తీసుకెళ్లాడు. పథకం ప్రకారం వెంకటేష్ గొడ్డలితో ఎల్లయ్యను కొట్టి చంపి ఎవరూ గుర్తు పట్టకూడదని మృతదేహాన్ని చెరువులోపడేశాడు. ఆ తరువాత భయంతో పోలీసులకు లొంగిపోయి జరిగిన హత్యను వివరించాడు. దీంతో హసన్‌పర్తి పోలీసు విభాగం కేసుదర్యాప్తు చేయడంతో నేరంరుజువైంది. దీంతో నిం దితుడు వెంకటేష్‌కు యావజ్జీవ శిక్ష విధించారు. అప్పటి ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రావు, రాజ్‌కుమార్ కేసు దర్యాప్తుచేశారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్ గుడికందుల రవీందర్ సాక్షులను ప్రవేశ పెట్టగా పబ్లిక్ ప్రాసి క్యూటర్ రాజమల్లారెడ్డి ప్రాసిక్యూషన్ తరపున వాదించారు.


అనుమతి లేని పాఠశాలల జాబితా ప్రకటించాలి



నవతెలంగాణ-సుబేదారి

జిల్లాలో అనుమతి లేకుం డా నడుస్తున్న ప్రైవేట్ పాఠశా లల జాబితాను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధి కారి కార్యాలయం ముందు కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ మాట్లాడుతూ విద్యను వ్యాపారం చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, విద్యాధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ తక్షణమే జిల్లా వ్యాప్తంగా విద్యావ్యాపారం చేస్తున్న స్కూళ్ల గుర్తిం పు రద్దుచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఈవో అబ్దుల్‌హైకు వినతిపత్రం అందించారు. ఈ ధర్నాలో నగర కార్యదర్శి బాలగోని రాకేష్, నాయకులు మహేష్, రాజే ష్, మహేష్, వెంకటేష్, రంజిత్, రాజ్ కుమార్‌లు పాల్గొన్నారు.

ముదిరాజులు ఐక్యంగా పోరాడాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

రానున్న రోజుల్లో ముదిరాజ్‌లు ఐక్యంగా పోరాడి అన్నిరంగాల్లో ముందుండాలని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరా జ్ అన్నారు. మండలకేంద్రంలో ఎంఈపి ఏటీజీ జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యామ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి దేవేందర్ హాజరై మాట్లాడుతూ జాతిఅభివృద్ధి, ఐక్యత కోసం ముదిరాజ్ యువత ముందుకు సాగాలని కోరారు. అనంతరం ధర్మసాగర్ మండల మెపా అధ్యక్షులుగా దాసరి రాజ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఎన్నికైన రాజ్‌కుమార్ మాట్లాడుతూ తన ఎ న్నికకు సహకరించిన మెపా రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగారపు రామకృష్ణ, దండు చిరంజీవి, నీరటి రాజు, చెన్నబోయిన సాయి శివ, దాసరి నవీన్, మేడబోయిన మహేందర్, మాచర్ల సుభాష్,సాయి తేజ, అబ్బురబోయిన వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-పరకాల

పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుర్రం సదానందం తల్లి గుర్రం లక్ష్మి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందగా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన అనంతరం గుర్రం లక్ష్మీ అంతిమయాత్రలో పాల్గొన్నారు. ప్రముఖ న్యాయవాది గోదావరిఖని కార్పొరేటర్ పెద్దపల్లి ప్రకాష్ తల్లి మధునమ్మ ఇటీవల మృతి చెందగా మధునమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో కౌన్సిలర్ మడికొండ సంపత్, డాక్టర్ మడికొండ శీను, బొజ్జంరమేష్, పసుల లావణ్య -రమేష్, మల్లేశం గౌడ్, శంకర్, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

మహిళాభివృద్ధి శిశు సంక్షేమంపై దృష్టి సారించాలి

- కమిషనర్, సెక్రటరీ వాకాటి కరుణ



నవతెలంగాణ-సుబేదారి

మహిళాభివద్ధి శిశు సంక్షేమంపై దృష్టి సారించాలని రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కమిషనర్, సెక్రటరీ వాకాటి కరుణ అన్నారు. మంగళవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత జిల్లా సంక్షేమ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో కొత్త సిలబస్ ప్రవేశపెడుతున్నామని, అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లలకు యూనిఫాం అందచేస్తున్నట్లు తెలిపారు. ప్రతి అంగ న్వాడి కేంద్రం మోడల్ కేంద్రంగా ఉండేలా అన్ని వసతులు ఎప్పటికప్పుడు పరీ క్షించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా మంది పిల్లలు లోపపోషణతో ఉన్నారని ఆయా జిల్లాల అంగన్వాడి కేంద్రాల్లోని లబ్దిపొందే పిల్లలకు ఎత్తు బరువు క్రమంగా నిర్వహించి లోపపోషణ లేకుండా చూడాలని, వారికి పౌష్టికాహారం అందించాలన్నారు. జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలను, వయో వద్ధుల సంరక్షణ కేంద్రాలను కనీసంనెలకు ఒక్కసారైనా కలెక్టర్, జిల్లా అధికారులు సందర్శించాలని సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళాభివద్ధి శిశు సంక్షేమంతో పాటు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమం కోసం అన్ని విభాగాల సమన్వయంతో పని చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. అన్ని విభాగాల వారితో కలిపి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సత్వర చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. ఈ వీడియా కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రాధిక గుప్త, జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ,సూపరింటెండెంట్ లక్ష్మికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన వ్యక్తి అస్తిపంజరం లభ్యం



నవతెలంగాణ-దామెర

సుమారు నాలుగేళ్ల క్రితం అదృశ్యమైన వ్యక్తి అస్తిపంజరం లభ్యమైన సంఘటన దామెరలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2020 నవంబరు 20న దామెరకు చెందిన వంగమల్లయ్య (70) అనే గొర్రెల కాపరి తన భార్యతో గొడవపడి ఇంట్లో నుండి వెళ్లిపోయి తిరిగి ఇంటికి రాకపో వడంతో మరుసటి రోజు అతని కుమారుడు కుటుంబ సభ్యులు దామెర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు చేసినప్పటికీ ఆచూకీదొరకలేదు. సోమవారం మల్లయ్య మనుమడు వంగ కిరణ్ గొర్లను మేపడానికి దామెర శివారులోని పెద్దగుట్ట పైకి వెళ్ళగా ఆ గుట్టపై ఒక అస్తిపంజరంను గమనించాడు. దానితోపాటు నలుపురంగు గీతల అంగీ, లుంగీని చెప్పులను గమనించి అస్తి పంజరం తనతాత మల్లయ్యదిగా గుర్తించి కుటుంబ సభ్యులకు తెలపడంతో వారు వెళ్లి అస్తిపంజరానికి గల బట్టలు చెప్పుల ద్వారా మల్లయ్య అని గుర్తించి భార్యతో గొడవపడి మనస్థాపంతో గుట్టపైకి ఎక్కి ఆత్మహత్య చేసుకుని అక్కడే చనిపోయినట్లుగా అతని కుమారుడు నిర్ధారణకు వచ్చి తన తండ్రి మరణం పై ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని ఫిర్యాదు చేయగా దామెర ఎస్సై కొంకఅశోక్ కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజలు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజలు, యువత విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో యాంటి డ్రగ్ అవగాహన గోడ పత్రికను డిఎస్పీలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మత్తు పదార్థాలువాడటం వల్ల శారీరక మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని, జిల్లాలో ప్రజలకు యాంటి డ్రగ్స్ పై చైతన్య పరిచే వివిధ కార్యమాలు చేపడతామని ఎస్పి పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు, డయల్-100 కు గాని ఫోన్ చేసి ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడ తాయని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, కాటారం, సైబర్ క్రైమ్, డిఎస్పీలు, సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, సుభాష్ బాబు, ఇన్స్పెక్టర్ రవీందర్ పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు లో ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. అనంతరం పరిపాలన న్యాయ సంబంధ విషయాలపై చర్చించారు.

కాళేశ్వరంలో జిల్లా కలెక్టర్ పూజలు



నవతెలంగాణ-మహదేవపూర్

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు రాజగోపురం నుండి పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామి వారి ఆలయంలో అభిషేకం, అమ్మవారి ఆలయంలో దర్శనం చేసుకున్న అనంతరం అర్చకస్వాములు స్వామివారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మారుతి, సూపరింటెండెంట్ శ్రీనివాస్ కాళేశ్వరం ఎంపీటీసీ మమత నాగరాజు, వివిధ శాఖల అధికారులు, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-మహదేవపూర్



ఇటీవలే మరణించిన దివంగత మాజీ వీఆర్వో జూనియర్ అసిస్టెంట్ మున్సిపల్ శాఖలో పని చేస్తున్న పంగరమేష్ కుటుంబానికి మంగళవారం తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం, భూపాలపల్లి జిల్లా తరపున రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలంగాణ వీఆర్వో వెల్ఫర్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా శాఖ అధ్యక్షుడు కష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-మహదేవపూర్

పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మండలంలోని రాపల్లికోటలో చోటుచేసుకుంది. ఎస్ఐ పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం రాపల్లికోటకి చెందిన బొగ్గుల భాస్కర్ (32) గత కొంతకాలంగా భార్య శైలజ తో జరుగుతున్న గొడవల కారణంగా శైలజ కుటుంబ సభ్యులు భాస్కర్‌తో గొడవపడి అసభ్య పదజాలంతో దూషించడంతో పాటు చంపుతామని బెదిరించడంతో మనస్థాపానికి గురైన భాస్కర్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని దీంతో వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు అతని భార్య,అత్త , మరో ఆరుగురిపై ఫిర్యాదు చేసినట్టు ఎస్సై వివరించారు. బాధితుడి తల్లి సాంబలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు తెలిపారు.

ఉచిత కంటి ఆపరేషన్లు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహదేవపూర్

కంటి సమస్యతో బాధపడుతున్న భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలాల్లోని అన్ని గ్రామాల ప్రజలకు ప్రొపెసర్ జయశంకర్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 30 నుంచి సెప్టెంబర్ 25 వరకు ఉచిత కంటి పరీక్షల క్యాంపులు,అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ అయిలి మారుతి తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన తాడిచెర్ల, మహదేవపూర్‌లలో వేరువేరుగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మల్హర్‌రావు మండలంలో ఈ నెల 30న, కాటారం మండలంలో జూలై 7న,మహదేవ్పూర్ మండలంలో జూలై14న,పలిమెల మండలంలో జులై 21న, మహాముత్తారం మండలంలో జులై 28న,మొగుళ్ళపల్లి మండలంలో ఆగస్టు 4న,టేకుమట్ల మండలంలో ఆగస్టు 11న,చిట్యాల మండలంలో ఆగస్టు 28న,రేగొండ మండలంలో ఆగస్టు 25న, గోరికొత్తపల్లి మండలంలో సెప్టెంబర్ 1న, గణపురం మండలంలో సెప్టెంబర్ 8న, భూపాలపల్లి మండలంలో 25న ఉచిత క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్యాంపుల అనంతరం అవసరమైన వారికి ఆపరేషన్ కొరకు ప్రత్యేక బస్సు ఏర్పాటుచేసి కంటి ఆపరేషన్లు పూర్తయిన తరవాత మళ్లీ ఆయా మండలాల్లో దింపడం జరుగుతుందన్నారు. కంటి సమస్యలతో బాధపడే వారు ఎవరైనా ఉంటే ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. 9391075767, 7095203260 ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుగ్గిళ్ల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ఛలో వరంగల్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఎమ్మార్పీఎస్30వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ లో జూలై 7న నిర్వహించే హలో మాదిగ ఛలో కవాతు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ మంగళవారం పిలునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఎమ్మార్పీఎస్‌ను స్థాపించి 30 వసంతాలు పూర్తిచేసుకున్న క్రమంలో మన మాదిగ జాతిఉనికి చాటిచెప్పేలా మాదిగ మహాజన కవాతు కార్యక్రమానికి పూనుకున్నారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా నిర్వహించే కార్యక్రమానికి కాటారం మండలంలోని ప్రతీమాదిగ బిడ్డతో పాటు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తమ బాధ్యతగా భావించి అధిక సంఖ్యలో తరిలివచ్చి కవాతు సభను విజయవంతం చేయాలని కోరారు.

విద్యుత్ షాక్ తగిలి దుక్కిటెద్దు మృతి

నవతెలంగాణ-చిట్యాల

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి రైతు దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో వెంకట్రావుపల్లి సి గ్రామంలో మంగళవారం జరిగింది. మండల కేంద్రం శివారు వెంకట్రావుపల్లి (సి)కి చెందిన రైతు నద్దునూరి రాజు కుమార్ దుక్కి దున్నే ఎద్దు సుమారు ఉదయం 11 కె వి ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైర్లు తగిలి ప్రమాదవశాత్తు అక్కడిక్కడే మతి చెందినట్లు రైతు తెలిపారు. ఎద్దు విలువ 80000 రూపాయలు ఉంటుందని రైతు పేర్కొన్నారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని రైతు వేడుకుంటున్నారు.

చిన్న కాళేశ్వరం పంప్‌హౌస్ మరమ్మతు పనులను పూర్తిచేయాలి

- ఇరిగేషన్ అధికారులకు కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశం




నవతెలంగాణ-మహదేవపూర్

కాటారం మండలంలోని చిన్నకాళేశ్వరం పంప్‌హౌజ్ మరమ్మతుల పనులు చేపట్టాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మంగళవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. అనంతరం గోదావరి, తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో ఉన్నవంతెనను పరిశీలించారు. బీరసాగర వద్ద జరుగుతున్న చిన్నకాళేశ్వరం పంప్‌హౌస్ మరమ్మతు పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మూడు పంప్ హౌస్ లు ఏర్పాటు చేయాల్సి ఉండగా రెండుపూర్తయ్యాయని, ఒకటి వచ్చే నెలలో పూర్తి చేయాలని ఆదేశించారు. మరమ్మతు పనులతో పాటు ప్రత్యామ్నయంగా విద్యుత్ సరఫరా పురుద్ధరణ పనులు చేపట్టాలని సూచించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా ఎర్ర చెరువు, మందిరం చెరువు, కొత్త చెరువు పరిధిలోని దాదాపు 10 వేల అదనపు ఆయకట్టుకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. ఎర్ర చెరువు, మందిరం చెరువులను పరిశీలించి చెరువు అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకున్నారు. కాటారం మండలం గారేపల్లి వద్ద కాళేశ్వరం రెండోదశ ఎత్తిపోతల పథకం పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. చిన్న కాళేశ్వరం పంప్ హౌస్ ద్వారా మహదేవపూర్, కాటారం, మహా ముత్తారం, పలిమెల మండలాలలో దాదాపు 45 వేల ఎకరాలకు అదనంగా సాగునీరు అందించేందుకు అవకాశం ఉన్నట్లు చెప్పారు. గారెపల్లి పంప్‌హౌస్ 2 నుండి 13 చెరువులకు నీటిని అందించనున్నట్లు తెలిపారు.

ఈ సంవత్సరం పంటలకు సాగు నీరు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు పనులు జరుగుతున్నాయని తెలిపారు. చిన్నకాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా దాదాపు 63 గ్రామాల రైతుల పంట పొలాలలకు సాగునీరు అందుతుందని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, అవసరమైన నిధులు కొరకు ప్రతిపాదనలు అందచేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నీళ్ల వస్తే రైతులు సాగు చేయడానికి ధైర్యం వస్తుందని జాప్యానికి తావు లేకుండా నిరంతరాయంగా పనులు జరగాలని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈఈలు యాదగిరి, తిరుపతిరావు, మహదేవపూర్ డిప్యూటీ తహసీల్దార్ కష్ణ, కాటారం తహశీల్దార్ నాగరాజు, ఇరిగేషన్ ఏఈ విజయ్ కుమార్, మెగా ప్రాజెక్టు సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే జీఎస్ఆర్



- పాలకుడిగా కాదు.. సేవకుడిగా పని చస్తా
- కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు
- భూపాలపల్లిలో ఔటర్ రింగ్ రోడ్డు
- త్వరలోనే ఇండస్ట్రీయల్ పార్క్‌ను ప్రారంభిస్తాం
- రూ.51 కోట్లతో 124 చెరువులకు మరమ్మతులు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్దే ప్రధాన లక్ష్యం అని, పాలకుడిగా కాదు సేవకుడిగా పనిచేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో నియోజకవర్గంలో అధిక వర్షం కురిసి 124 చెరువులు గండ్లుపడగా రూ.51 కోట్లతో చెరువులకు మరమ్మతులు చేపట్టడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం భూపాలపల్లి ఔటర్‌రింగ్ రోడ్డుకు కేంద్ర మంత్రి గడ్కారికి మంత్రి కోమటిరెడ్డితో ప్రతిపాదనలు పంపించామన్నారు. త్వరలోనే ఆ పనులను ప్రారంభిస్తామని వివరించారు. మొరంచ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని అనుమతులు రాగానే పనులను ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గంలో పలు పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మౌలిక సదుపాయాల సౌకర్యాల కోసం రూ.140 కోట్లు కేటాయించామని తెలిపారు. అట్లాగే బాగిర్తిపేట ఆర్చి నుండి కొడవటంచ రోడ్డుకు రూ.35 కోట్లతో త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు.శాయంపేట, మొగుళ్ళపల్లి మండలాలకు 2అంబులెన్స్‌లను అందించం జరిగిందన్నారు.

అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లాలో ఐటి మంత్రి శ్రీధర్ బాబు ఉన్నారని, త్వరలోనే 100ఎకరాలు కేటాయించి నియోజకవర్గంలో ఇండస్ట్రీయల్ పార్క్‌ను ప్రారంభిస్తామని అన్నారు. జిల్లా కేంద్రంలో ఉద్యోగాలిస్తామని డబ్బులు వసూలు చేసిన బ్రోకర్లు వసూలు చేసిన డబ్బులను బాధితులకు నెల రోజుల్లో ఇవ్వాలి. లేకపోతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారం రోజులో మరో 430 డబుల్ బెడ్ రూం ఇళ్లను నిరుపేదలకు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఉన్న యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.

నియోజకవర్గంలో రూ.160 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు పూర్తిదశలో ఉన్నాయన్నారు. రూ.5 కోట్లతో టేకుమట్ల-రాఘవరెడ్డి పేట బ్రిడ్జి మరమ్మతు పనులను చేపడుతున్నట్లు తెలిపారు. జూలై 10 వరకు మరమ్మత్తు పనులు పూర్తవుతాయన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి సగటున రూ.40 లక్షల వరకు వివిధ అభివృద్ధి పనుల కోసం నిధులను అందించామని, రాబోయే రోజుల్లోకూడా మరిన్ని అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తానని నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ నాయకులు దెబ్బేట రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, అప్పం కిషన్, దాట్ల శ్రీనివాస్, అంబాల శ్రీనివాస్, సాంబమూర్తి, బాలగోని రమేష్, నగునూరి రజినీకాంత్, తోట రంజిత్, వెంకీ యాదవ్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుడికి న్యాయం జరిగేలా పోలీసింగ్ ఉండాలి

- జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లా పరిధిలో సామాన్యుడిని దష్టిలో పెట్టుకొని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ ఉండాలని ప్రజలకు మార్గదర్శకంగా ఉండాల్సిన పోలీసులు అనైతిక చర్యలకు పాల్పడితే క్రమశిక్షణ చర్యలతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. జిల్లా పోలీసు అధికారులు శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పోలీసుస్టేషన్ల లో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని ఎస్పి ఆదేశించారు. మంగళవారం జిల్లాపోలీసు కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న కేసుల్లో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌ను పెంపొందించి కేసుల దర్యాప్తును పూర్తి చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ, తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల్లో విచారణను త్వరగా పూర్తిచేసి చార్జీషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతీకేసుకు సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, లక్ష్యం నిర్దేశించుకుని విధులు నిర్వహించాలన్నారు. చోరీకేసుల్లో అన్ని కోణాల్లో విచారణ చేసి చోరీలకు పాల్పడిన వారిని గుర్తించి సొత్తును రాబట్టాలన్నారు. ప్రతీ రోజు వాహనాల తనిఖీలు నిర్వహించాలని ఎస్పి పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని, జిల్లా పరిధిలో గంజాయి రవాణాదారులు, వినియోగదారులపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, చెడు పనులను ఎవరూ ప్రోత్సహించిన ఉపేక్షించేదిలేదని ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, కాటారం, సైబర్ క్రైమ్ డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్‌రెడ్డి, సుభాష్‌బాబు, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలకు అందరూ సిద్ధం కావాలి

- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవ తెలంగాణ-భూపాలపల్లి



ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం పై భవిష్యత్తులో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని దీనికి అందరూ సిద్ధంగా ఉండాలని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో గత మూడు రోజులుగా జరిగిన పార్టీ కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని, వాటిఅమలు అమలు కోసం సమరశీల పోరాటాలకు రూపకల్పన చేశామన్నారు. మోడీ ప్రజలకు అనేక రకాల వాగ్దానాలు చేశారు. జీరో అకౌంట్ లో 15 లక్షలు ఇస్తానని మాట తప్పడు. ప్రధాని అవాస్ యోజన పథకం కింద ఇందులేని పేదలకు గుంట స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇస్తామని ఇప్పటిదాకా ఇవ్వకుండా పేద ప్రజలకు అన్యాయం చేశాడని ఆరోపించారు. అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేశాడని, పోడు రైతులకు పట్టాలు రాకుండా అడ్డుకున్నాడన్నారు. ఉపాధి హామీ పథకాన్ని మున్సిపాలిటీ ఏరియాలలో అమలు చేయలేదన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా నిర్వహించడం లేదని, పెట్టుబడి దారులకు అనుకూలంగా కార్మిక వర్గానికి వ్యతిరేకంగా చట్టాలను మార్చాడని ఆయన ఆరోపించారు.

సింగరేణి ప్రాంతంలో ఉండే బొగ్గు బ్లాకులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడతా ఉన్నాడన్నారు. కార్పొరేటు శక్తులకు బొగ్గు బ్లాక్ లను ఇస్తున్నాడని, ఇటీవల కాలంలో శ్రావణ పెల్లి బొగ్గు బ్లాక్ ను ప్రవేటు వాళ్లకి ఇవ్వడానికి వేలం పాట పెట్టాడని విమర్శించారు. దేశవ్యాప్తంగా 61 బొగ్గు బ్లాకులను కార్పొరేట్ శక్తులకు ఇవ్వడానికి వేలం వేశాడని, ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 28న జిల్లా కేంద్రంలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .

ఈ కార్యక్రమంలో గడప శేఖర్, ఆకుదారి రమేష్,మేకల మహేందర్, నేటి నరేష్, గంపల గోవర్ధన్,రాజశేఖర్, దువ్వల భారత అక్క, కాల్వ చర్ల రజిత, సరోజన, రామగిరి సునీత తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమం ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలో వృద్ధాశ్రమం ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి మహిళా, శిశు సంక్షేమ, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ అంగన్‌వాడీలు బలోపేతం, దివ్యాంగుల, వృద్ధులు, ట్రాన్స్ జండర్లు నమోదు తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో వయోవద్ధుల సంక్షేమం కోసం జిల్లాలో వద్ధాశ్రమం ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. వృద్ధాశ్రమాలు అందుబాటులో లేని జిల్లాలో భవననిర్మాణానికి భూమినిగుర్తించాలని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రతిపాదనలు అందచేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంక టేశ్వర్లు, మహిళాశిశువయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా మహిళ మృతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



అనుమానస్పదంగా మహిళా మృతి చెందిన సంఘటన భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పక్కీర్‌గడ్డలో మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబంలో తలెత్తిన వివాదాలతో భర్తే హతమార్చి ఉంటాడంటూ ఆరోపణలు ఉన్నాయి. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు ముడలం ఆన్‌సాన్‌పల్లికి చెందిన గుగులోతు రాజు సమ్మక్కల కుమార్తె సుమత (28)ని భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని పక్కీర్‌గడ్డగ్రామానికి చెందిన విస్లావత్ హతిరామ్‌కు 2016లో ఇచ్చి వివాహం జరిపించారు. వీరికి ఒక కుమారుడు సౌమిత్, కుమార్తె తేజల్ ఉన్నారు. అయితే, గత ఏడాది క్రితం మంచి ఇరువురు భార్య,భర్తలకు గొడవలు జరుగుతున్నాయని, హతిరాం వేరొక మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని మతురాలి కుటుంబీకులు ఆరోపించారు.

ఈ క్రమంలోనే హతిరామే భార్యను హత్య చేసి ఉంటాడని అనుమానించడంతో పాటు అదే నిజమని ఖరాఖండిగా చెప్పుకొచ్చారు. మంగళవారం ఉదయం ఇంటి సమీపానికి తన వెంట గొర్రెపిల్లను తీసుకొని మేతకు వెళ్లిందన్నారు. ఆ వెంటనే. కొద్దిసేపటికి హతిరాం కూడా వెళ్లి తనతో గొడవపడ్డాడని ఆ తదుపరి తన మెడ చుట్టు మున్నీ చుట్టి హత్య ఉంటాడని ఆరోపించారు. తన వెంట ఉన్న గొర్రెపిల్లను కూడా చంపేసి ఆ హత్యకు వేరొక వ్యక్తుల మీదకు నెట్టేసేందుకు చిత్రీకరించినట్లు ఆరోపించారు.అయితే, సుమలత మృతి చెందిన విషయం తెలుసుకున్న భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, ఎస్సై సుధాకర్‌లు సంఘటన స్థలానికి చేరుకొని మతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని వందపడకల ఆసుపత్రికి తరలించారు. కుటుబ సభ్యుల అనుమానం ఫిర్యాదుతో భర్త హతిరాంను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కాగా మృతురాలి తండ్రి ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేష్ కుమార్ తెలిపారు.

డిసిఓ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సరికాదు

నవతెలంగాణ-మల్హర్ రావు



భూపాలపల్లి సహకార సంఘం డిసిఓ శైలజ సహకార చట్టాలకు విరుద్ధంగా వెళుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సరికాదని సింగిల్ విండో డైరెక్టర్లు సుంకురాము, మాచర్ల సురేష్, పోట్ల రాజమ్మలు ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని పిఏసిఎస్ కార్యాలయం ముందు విలేకరులతో మాట్లాడారు డిసిఓ ముందస్తుగా ఎంసీ సమావేశానికి రావాలని నోటీస్‌లు జారీచేసి తీరా సమయానికి తాత్కాలిక చైర్మన్‌ను నియమించడం సరికాదన్నారు. సహకార చట్టంలోని ఏ జీవో ప్రకారం చైర్మన్ నియామకం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఎంసీ మీటింగ్ హాజరైన సంతకాలు చేయలేదు కాబట్టి మీరు వచ్చిన రానట్లే, మీకు అడిగే హక్కు లేదని డిసిఓ అనడం బాధాకరమన్నారు. తాము ఎంసీ మీటింగ్ ను బహిష్కరించి బయటకు వచ్చినట్లుగా తెలిపారు.

తాడిచెర్ల పీఏసిఎస్ చైర్మన్‌గా మొండయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము తాత్కాలిక చైర్మన్‌గా ఇప్ప మొండయ్యకు బాధ్యతలు అప్పజెప్పినట్లుగా భూపాలపల్లి డిసిఓ శైలజ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎంసీ సమావేశానికి హాజరైన మెజార్టీ సభ్యులు మొండయ్యను బలపరచడంతోఆయనకు తాత్కాలిక చైర్మన్ బాధ్యతలు అప్పజెప్పినట్లుగా తెలిపారు. సొసైటీలో మొత్తం 13 మంది సభ్యులు ఉండగా ముగ్గురు దీపాల్టర్ కాగా ఒకరు అనారోగ్యంతో మృతి చెందారు. మిగిలిన 9 మందిలో మెజార్టీ 5 గురు డైరెక్టర్లు హాజరైయ్యారన్నారు. 9 మంది సభ్యుల ఫొటోతో కూడిన గుర్తింపునకు సహకార సంఘం హైదరాబాద్ స్టేట్ ఎలక్షన్ కమిషన్‌కు పంపి వారి నిర్ణయం మేరకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక చేయునట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మల్కా ప్రకాష్ రావు, వోన్న తిరుపతి రావు, సంగ్గెం రమేష్, సర్వానాయక్, సిఈఓ సంతోష్, పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను కళాశాల అధ్యాపకులు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి డీఐవో దేవారాజు మాట్లాడారు. ఈ సందర్భంగా కళాశాలలో రెండవ సంవత్సరం పూర్తి చేసుకుని ఎంసెట్లో మంచి ర్యాంకు సాధించి బీటెక్, బిఫార్మసీలో సీటు పొందిన 20 మంది విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి లైబ్రేరియన్ రవీందర్, అధ్యాపకులు నరేందర్, వెంక ట్ రెడ్డి, కరుణాకర్, స్వరూపరాణి, నరేష్, రమేష్, భరత్ రెడ్డి, జైపాల్, ఉమామహేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లాను ఘనంగా సన్మానించిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన సందర్భంగా వారిని హైదరాబాద్ ఎమ్మెల్యే నివాసంలో వారికి బచ్చన్నపేట ఎంపీపీ బావండ్ల నాగజ్యోతికృష్ణంరాజు, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డిల ఆధ్వర్యంలో మండల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు తరలివెళ్లి ఘనంగా స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దూడల కనకయ్య, మండల కోఆర్డినేటర్ ఎండీ.ఫిరోజ్ పందిపెల్లి సిద్ధిరామిరెడ్డి, కొండి వెంకట్ రెడ్డి, ఈదులకంటి ప్రతాపరెడ్డి, వైస్ ఎంపీపీ అనిల్ రెడ్డి ఎంపీటీసీలు గుర్రాల నర్సిరెడ్డి, వేణుగోపాల్ మల్లా సిద్ధిరాములు, మామిడి ఐలయ్య గూడెపు తిరుపతి కో ఆప్షన్ నెంబర్ షబ్బీర్, మాజీ సర్పంచులు ఎండి ఆజాం, కోనేటి స్వామి, బందారం వినయ్ కుమార్ మీసా శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు బొమ్మిన ఆంజనేయులు, ఇమ్మడి జితేందర్‌రెడ్డి, మహమ్మద్ అజీమ్, పరిదే మల్లేష్, తిరుమల్‌రెడ్డి, అంబాల క్రాంతిల్డో ఘన స్వాగతం పలికారు.

సోమన్న ఆలయ అర్చకులకు పదోన్నతులు

ప్రధాన అర్చకుడిగా లక్ష్మన్న, ఉప ప్రధాన అర్చకుడిగా డీవీఆర్ శర్మ

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పనిచేస్తున్న అర్చకులకు పదోన్నతులు కల్పిస్తూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న ప్రధాన అర్చకుడిగా లక్ష్మన్న, ఉప ప్రధాన అర్చకుడిగా తెలంగాణ రాష్ట్ర అర్చక, ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డీవీఆర్ శర్మలకు పదోన్నతుల పత్రాలను అందజేశారు పదోన్నతులు పొందిన లక్ష్మన్న, డీవీఆర్ శర్మలను ఈవో తో పాటు ఆలయ అర్చకులు, సిబ్బంది అభినందించారు. దాతల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేయడంలో డివిఆర్ శర్మ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

కలెక్టర్ వెంటనే స్పందించాలి: సీపీఎం

నవతెలంగాణ-జఫర్‌గడ్



జనగామ కలెక్టరేట్‌లో ఆత్మహత్య యత్నించిన దానిపై కలెక్టర్ వెంటనే స్పందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం కాట భిక్షపతి అధ్యక్షుడు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా. సోమయ్య మాట్లాడుతూ వారసత్వంగా రావలసిన భూమిని, అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకుని సంబంధిత బాధితులకి న్యాయం చేయాలన్నారు. రాష్ట్రంలో రైతులు ధరణి వల్ల అనేక ఇబ్బందుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్ సవరించి రైతు సమస్యలు పరిష్కరించాలని తెలియజేశారు. కలెక్టరేట్‌లో ఆత్మహత్యం ప్రయత్నించిన వ్యక్తి యొక్క భూమి వివరాలు అధికారులు పరిశీలించి అతనికి రావలసిన భూమి అతని మీద ఎక్కించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూ సమస్య రైతులకు న్యాయం జరుగని పక్షంలో రైతులను సమీకరించి కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోరైతు మండల కార్యదర్శి యాకయ్య , వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వడ్లకొండ సుధాకర్ , శంసుద్దీన్, నారాయణ ,రాజయ్య, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

గుప్త నిధుల పేరుతో భారీ మోసం

రూ.12.97లక్షలతో పాటు రెండు కార్లు, నగలు స్వాధీనం

ఇద్దరి అరెస్టు.. మాయ మాటలకు ప్రజలు మోసపోవద్దు: డీసీపీ

నవతెలంగాణ-పాలకుర్తి



గుప్త నిధుల పేరుతో భారీ మోసానికి పాల్పడిన ఓ ముఠాను పోలీసులు పట్టుకున్నారని జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ తెలిపారు. మంగళవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ధన్నపేట ఏసీపి అంబటి నర్సయ్య తో కలిసి మాట్లాడుతూ.. పాలకుర్తి సర్కిల్ పరిధిలోగల కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన ఒక బాధితురాలు ఫిర్యాదు మేరకు వరంగల్ సి పి అంబర్ కిషోర్ జా ఆదేశాల మేరకు గుప్త నిధుల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠాను కొడకండ్ల ఎస్సై బండి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారని తెలిపారు. కొడకండ్ల ఎస్సీ కాలనీకి చెందిన ఓ మహిళను సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అగ్రహారం గ్రామానికి చెందిన కడమంచి రజనీకాంత్ మీ ఇంట్లో నలుగురు చనిపోయారని చెప్పడంతో ఆ మహిళ రజనీకాంత్ మాటలు నమ్మి రజనీకాంత్ ను తన ఇంటికి తీసుకెళ్లిందని తెలిపారు. అమాయక మహిళను నమ్మించిన రజనీకాంత్ మీ ఇంట్లో గుప్తనిధి ఉందని దానివల్లనే నలుగురు చనిపోయారని భయభ్రాంతులకు గురి చేశాడని తెలిపారు. ఇంట్లో ఉన్న గుప్త నిధులను బయటకు తీయకుంటే మిగతావారు కూడా చనిపోతారని తెలపడంతో ఆ మహిళతో పాటు అత్త ఆవేదనకు, ఆందోళనకు గురయ్యారని వివరించారు. ఇంట్లో ఉన్న గుప్త నిధులను బయటకు తీయాలంటే ఒక పూజ చేయాలని దాని కోసం అంజనం వేసి చూడాలని బాధిత మహిళను నమ్మించడంతో బాధిత మహిళ యాదగిరిగుట్ట లోని పూజ సామాగ్రి షాప్ కి వెళ్లి రూ.1,75,000 చెల్లించి పౌడర్ తీసుకొచ్చిందని తెలిపారు. బాధిత మహిళ పౌడర్ తీసుకువచ్చానని రజనీకాంత్ కు సమాచారం ఇవ్వడంతో సురేష్ తో కలిసి రజనీకాంత్ కొడకండ్ల ఎస్సీ కాలనీలో గల బాధిత మహిళ ఇంటికి వచ్చి ఇంట్లో గుప్త నిధులు ఉన్నాయని, చెప్పాడని తెలిపారు. గుప్త నిధులు తీయడానికి వేములవాడ ల గల విగ్నేశ్వర పూజ స్టోర్ లో రూ.తొమ్మిది లక్షల ఇరవై వేలు చెల్లించి పూజ సామాగ్రి తీసుకువచ్చారని తెలిపారు. ఇంట్లో పూజ చేయడానికి ఇంటి వద్దకు నరసింహ, సురేష్ లు కలిసి వచ్చారని, 15 రోజులు ఇదేవిధంగా పూజ చేయమని తెలిపారని బాధితురాలు ఫిర్యాదులు పేర్కొందని తెలిపారు. 15 రోజుల తర్వాత మళ్లీ ఇలాంటి పూజ ఒకటి చేయాలని అందుకు రూ.14 లక్షలు ఖర్చు అవుతాయని తెలుపడంతో బాధితురాలితో పాటు ఆమె భర్త, అక్క, బావలు కలిసి కరీంనగర్ లోని రాజా రాజేష్వరి పూజ సామాగ్రి షాపుకు వెళ్లి ఏడు లక్షల రూపాయలు చెల్లించారని, మిగతా ఏడు లక్షలు చెల్లిస్తేనే పూజా సామాను తీసుకొని వస్తామని రజనీకాంత్, సురేష్, నరసింహ చెప్పారని తెలిపారు. పూజా సామాను తీసుకొని వచ్చిన తర్వాత డబ్బులు ఇస్తామని బాధిత మహిళ తెలపడంతో మంగళవారం పూజా సామాను తీసుకుని కొడకండ్ల గ్రామానికి నరసింహ పూజ చేయడం కోసం వచ్చాడని తెలిపారు. పోలీసులు ముందస్తు ప్రణాళికలో భాగంగా నరసింహతో పాటు అతని బృందాన్ని పట్టుకున్నారని తెలిపారు. గుప్తనిధుల తవ్వకాల కోసం మోసాలకు పాల్పడిన ముఠా నుండి రెండు కార్లు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. బాధితురాలు ఇచ్చిన నగదులో చెర్లవంచలోని వినుకొండ సంపత్ పూజ షాప్ లో కొంత ఉన్నదని చెప్పడంతో నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. రూ.12 లక్షల 97 వేల రూపాయల నగదు, 40 వేలు విలువ చేసే 540 వెండి నాగ బొమ్మ బిల్లలు, లక్ష్మీదేవి బిల్లలు, 1,50,000 విలువచేసే 76 బంగారు రేకు నాగ బిల్లలు లక్ష్మీదేవి బిల్లలు, పూజ కోసం ఉపయోగించే చెక్క పెట్టెలు డబ్బులను లెక్కించే యంత్రం, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నరసింహ సంపత్ కుమార్ లను అరెస్టు చేశామని తెలిపారు. వేములవాడలో గల పూజ దుకాణం నుండి బాధితురాలికి సంబంధించిన రూ.రెండు లక్షల 50 వేల పాటు అప్పుడప్పుడు పూజ సామాగ్రి కోసం చూపించే కిరాణాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీరిద్దరి వద్ద నుండి రూ.15 లక్షల 47 వేల స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నరసింహ గతంలో ఇలాంటి మోసాలకు పాల్పడడంతో రాచకొండ జిల్లా ఆత్మకూరు పోలీస్ షన్లో కేసులు ఉన్నాయని తెలిపారు . సిరిసిల్ల మండలం పెద్దూరు గ్రామానికి చెందిన కడమంచి రజనీకాంత్ మోటార్ సురేష్‌లు పరారీలో ఉన్నారని తెలిపారు. జాతకం, జ్యోతిష్యం పేరుతో మాయ మాటలు చెప్పి మోసాలకు పాల్పడే ముఠాను ప్రజలు నమ్మి మోసపోవద్దని డీసీపీ రాజా మహేంద్ర నాయక్ సూచించారు. ఈ ముఠా గతంలో ఉమ్మడి వరంగల్, అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో ఇంట్లో బాగాలేదని పూజలు చేసి అనేకమందిని మోసం చేశారని తెలిపారు. లక్షల్లో డబ్బులు వసూలు చేయడమే ఈ ముఠా లక్ష్యమని ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రజలను మోసం చేసే ముఠాలను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. నిందితులను పట్టుకునేందుకు వర్ధన్నపేట ఏసీపి అంబటి నర్సయ్య ఆధ్వర్యంలో పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రడ్డి పర్యవేక్షణలో అహర్నిశలు కృషిచేసిన కొడకండ్ల ఎస్సై బండి శ్రావణ్ కుమార్ తో పాటు కానిస్టేబుళ్లు శ్రీనివాస్, సోమిరెడ్డి, సంపత్ రాజు, రాజకుమార్, అశోక్, సోమేశ్వర్, శ్రావణ్, శ్రీనివాస్, అరుణ్ తదితరులను అభినందించి క్యాష్ రివార్డులను అందజేశారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి తుమ్మల.. పాల్గొన్న కలెక్టర్

నవతెలంగాణ-జనగామ

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ, హ్యాండ్లూమ్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం నాజిల్లాలోని గానుగుపహాడ్ గ్రామంలోని రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అండ్ హాండ్లూమ్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్ని జిల్లాల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రైతు భరోసా పథకం అమలు కోసం అన్ని జిల్లాల రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని ఈ రైతుల అభిప్రాయాల సేకరణ నేపథ్యంలో జనగామ జిల్లాకు సంబంధించి రైతు కాకర్ల శ్రీనివాస్ తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా రైతు కాకర్ల శ్రీనివాస్ మాట్లాడారు. పది ఎకరాల భూమి ఉన్న రైతులకు ఈ రైతు భరోసా పథకాన్ని అందించాలన్నారు. నిజమైన రైతులకు ఈ పథకం అందేలా చూడాలన్నారు. పేద రైతులకు, వ్యవసాయంపై మాత్రమే ఆధారపడే అర్హులైన లబ్ధిదారులకు ఈ పథకం అమలు చేకూర్చాలని కోరారు. అలాగే రైతు రుణమాఫీ కింద కౌలు రైతులకు ఆంక్షలు లేకుండా ఈ పథకాన్ని అందించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, రైతులకు ఆరోగ్య కార్డులు ఇవ్వాలని రైతు మంత్రికి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా జిల్లాలోని మూడు రైతు వేదికలలో పాల్గొన్న రైతుల నుంచి అభిప్రాయాలను రాతపూర్వకంగా సేకరించి, ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని వ్యవసాయ శాఖ మంత్రి అన్ని జిల్లాల వ్యవసాయాధికారులకు సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఏర్పాటైన సబ్ కమిటీ రాష్ట్ర రైతాంగ అభిప్రాయాల మేరకే ఈ పథకం అమలుపై నిర్ణయం తీసుకుంటుందని భరోసా కల్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అక్కడ ఉన్న రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం నేపథ్యంలో వేసే పంట గురించి తగిన సూచనలు చేశారు.



రైతులు అధిక దిగుబడులు సాధించాలి



రైతులతో కలిసి వరి నాట్లు నాటిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ

రైతు బిడ్డ అయిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రైతులతో కలిసి వరి నాట్లు వేస్తూ రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా మంగళవారం జనగామ జిల్లాలోని వడ్లకొండ గానుగుపాడు గ్రామాలలో పర్యటించి రైతుల సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని వడ్లకొండ గ్రామంలో రోహిణీ కార్తెలో నారు పోసి (ఎడగారు) రైతులు నాట్లు వేస్తున్న సందర్భంగా వరి నాట్లు వేస్తున్న రైతులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడి, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఎకరాల్లో పంటకు వరి నాట్లు వేస్తున్నారు? ప్రతి రోజూ ఎంత మంది నాట్లు వేస్తున్నారు? ఎంత కూలీ ఇస్తున్నారు? అని కలెక్టర్ రైతులను అడుగగా, 3 ఎకరాల్లో పంటకు వరి నాట్లు నాటుతున్నామని, రోజుకు పది మందితో కూలీ రూ. 300 చెల్లిస్తున్నారని రైతులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం వడ్లకొండ గ్రామంలోని మారబోయిన బుచ్చిరాములు రైతు పొలంలో జిల్లా కలెక్టర్ రైతులతో కలిసి వరి నాట్లు వేశారు. ఈ సందర్భంగా వారితో మమేకమై నాట్లు వేస్తూ, సేంద్రీయ ఎరువులను ఉపయోగించాలని, అలాగే సకాలంలో నాట్లు వేసి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. అలాగే అదే గ్రామంలోని ఆకుల భిక్షపతి రైతు పొలంలో వేసిన పచ్చిరొట్ట పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ పచ్చిరొట్ట పంటను వేయటం వల్ల భూసారం పెరుగుతుందని, భూమిలో సేంద్రీయ పదార్థం పెరగడం వలన నీరు నిలుపుకొనే సామర్థ్యం పెరుగుతుందన్నారు. అన్ని రకాల పోషకాలు భూమికి అందడం వలన అధిక దిగుబడులు రాబట్టవచ్చని రైతులకు సూచించారు. ఈ విత్తనాలపై ప్రభుత్వం రాయితీని అందిస్తోందని తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డీఏఓ వినోద్ కుమార్, ఏఈఓలు, ఏఓలు, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబెల్లి చూపు.. కాంగ్రెస్ వైపు..!

ముహూర్తం కోసం అగ్రనేతల చుట్టూ ప్రదక్షిణలు..
జూలై 4 తరువాతే ముహూర్తం ఖరారు..
అడ్డుకుంటామని స్పష్టం చేస్తున్న ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, నాయకులు
నిరసనలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-పాలకుర్తి



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చూపు కాంగ్రెస్ వైపు మళ్లిందనే గుసగుసలు బలంగా వినిపిస్తున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిడాల యశస్వినీ రెడ్డి చేతిలో ఘోర పరాజయం పాలైన ఎర్రబెల్లి దయాకర్‌రావు ఓటమిని జీర్ణించుకోవడం లేదనే ప్రచారం జరుగుతుంది. 2024 పార్లమెంట్ ఎన్నికలతో పాటు వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘోర పరాజయం కావడంతో దిక్కు తోచని స్థితిలో బీఆర్ఎస్ శ్రేణులు సతమతమవుచున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ఫోన్ ట్యాపింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టింది. పర్వతగిరి కేంద్రంగా 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడవడంతో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రమేయం ఉందనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నుండి బయట పడేందుకు ఇటీవలే జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోసం రహస్యంగా ఒప్పందం చేసుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కాంగ్రెస్ అధిష్టానం రంగంలోకి దింపడంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర మంత్రి, మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి ద్వారా కొంతమంది ఎమ్మెల్సీలతో సింగపూర్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రహస్య మంతనాలు జరిపినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు తన నిర్ణయాన్ని వెలిబుచ్చేందుకు పాలకుర్తి నియోజకవర్గం లోని 6 మండలాలకు చెందిన ముఖ్యులతో పర్వతగిరి లో రహస్య సమావేశాన్ని ఏర్పాటు చేయడం పార్టీ మార్పుపై చర్చనీయాంశంగా మారింది. అంతర్గతంగా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యకర్తలకు మాత్రం పార్టీ మారే ప్రసక్తి లేదనే సంకేతాలు పంపడంలో అంతర్యమేమిటనే చర్చ జరుగుతుంది. కొంతమంది నాయకులు పార్టీ మారడం పట్ల సానుకూలంగా స్పందించగా మరి కొంతమంది వ్యతిరేకించినట్లు సమాచారం. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరిక పట్ల కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో పాటు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డిలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేరిక ప్రచారాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ శ్రేణులు నిరసనలు తెలిపేందుకు సిద్ధమవుతున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి కార్యకర్తలతో రహస్య సమావేశాలను ఏర్పాటు చేసి పార్టీ మారే ప్రసక్తి లేదనే సంకేతాలను కార్యకర్తలకు చేరవేసి పార్టీ మారేందుకే రహస్య సమావేశాలు ఏర్పాటు చేసుకుంటాడనే విమర్శలు ఉన్నాయి. 2008లో వరంగల్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో పాలకుర్తి పై దృష్టి సాధించి చెన్నూరు (నేటి పాలకుర్తి) మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావును రాజకీయ సమాధి చేశాడనే విమర్శలు బలంగా ఉన్నాయి. ఎలాంటి రాజకీయ పదవులు లేకున్నా డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు 20 సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజలకు సేవ చేశాడని, ఏనాడు రాజకీయంగా కుంగిపోలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పాలకుర్తిలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావుకు ఆరోగ్య శ్రీ ట్రస్టు చైర్మన్ పదవీని కట్టబెట్టింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం కూలిపోవడంతో చైర్మన్ పదవీని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు వదులుకున్నారు. 2023 ఎన్నికల్లో డాక్టర్ సుధాకర్‌రావును కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించినప్పటికీ నిరాకరించారు. పదవుల కన్నా పరువు, ఆత్మ అభిమానం గొప్పదని డాక్టర్ సుధాకర్ రావు తేల్చి చెప్పారు. రాజకీయ పదవీపోయి ఆరు నెలలు గడవకముందే రాజకీయ పదవుల అన్వేషణలో మాజీ మంత్రి ఎర్రబెల్లి తహతహ లాడుచున్నాడనే విమర్శలు ఉన్నాయి. 2016లో టిడిపిని వీడే ఒకటి, రెండు రోజుల ముందు పార్టీని వీడేది లేదని కార్యకర్తలకు సంకేతాలు పంపిన ఎర్రబెల్లి బిఆర్ఎస్ లో చేరి తన నిజ స్వరూపాన్ని నిరూపించుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి.ఏది ఏమైనాప్పటికీ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నుండి బయట పడేందుకు మాత్రమే పార్టీ మార్పుపై దృష్టి పెట్టాడనే ఆరోపణలు మెండుగా ఉన్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా, బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు పెరగడంతో కాంగ్రెస్ పార్టీలో ఎర్రబెల్లి దయాకర్ రావు చేరేందుకు ముహూర్తం కోసం కాంగ్రెస్ అగ్ర నాయకుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. జులై 4న దయాకర్ రావు పుట్టినరోజు ను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరుతారని దయాకర్ రావు అనుచరులు, సన్నిహితులు గుసగుసలాడుకుంటున్నారు. ఎర్రబెల్లి కాంగ్రెస్ లో చేరితే నియోజకవర్గంతో పాటు మండలాల్లో, గ్రామాల్లో గ్రూపుల కుంపటికి ఆజ్యం పోయడం ఖాయమని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. నియోజకవర్గంలో ఆరు నెలల కాలంలో ఎలాంటి గ్రూప్ తగాదాలు, కార్యకర్తల ఆగడాలకు చోటు లేకుండా కట్టడి చేయడంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో పాటు ఎమ్మెల్యే యశస్విని రెడ్డిలు కట్టడి చేశారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆరు నెలలుగా స్వేచ్ఛ జీవితంలో ఉన్న పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరితే గ్రూపు తగాదాలకు, ఆగడాలకు మళ్లీ మొదటికి వస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎర్రబెల్లి కాంగ్రెస్ లో చేరుచున్నాడనే ప్రచారంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్రమత్తమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో చేరకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వ్యతిరేకించాలని, అడ్డుకోవాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎర్రబెల్లి ఇటు అధికారపక్షంలో, అటు ప్రతిపక్షంలో ఉన్న పదవులు అనుభవించాడని, ప్రజల చేతిలో ఘోర పరాజయం కావడం, ఇప్పుడు ఎలాంటి పదవులు లేకపోవడంతో కాంగ్రెస్ గూటికి చేరి ఏదో ఒక పదవీ పొందాలనే ఆలోచనలతో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీలను తీసుకొని కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు అంతర్గతంగా రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. ఎర్రబెల్లి దయాకర్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరుచున్నాడని ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ దయాకర్ రావు చేరికను కాంగ్రెస్ అధిష్టానం అడ్డుకట్ట వేస్తుందో, స్వాగతిస్తుందో వేచి చూడాలి.

కారోబార్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామవరం గ్రామానికి చెందిన పసుపులేటి నాగయ్య కారబార్ రోడ్ యాక్సిడెంట్ గురై సోమవారం సాయంత్రం మృతిచెందగా ఆయన కుటుంబాన్ని పంచాయతీ కార్యదర్శి గంట శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శి వివిధ గ్రామాలకు చెందిన కారోబార్లు ఆయన భౌతిక గాయం పై పూలమాలవేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి సానుభూతి తెలియజేయడంతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన కార్యదర్శులు కారో బార్లు పాల్గొన్నారు.



జనగామ డీసీపీని కలిసిన గిరిజన జర్నలిస్టులు

నవతెలంగాణ-పాలకుర్తి /జనగామ

జనగామ డిసిపి గా రాజమహేంద్ర నాయక్ ఇటీవలే బాధ్యతలు స్వీకరించడంతో మంగళవారం జిల్లాలోని గిరిజన జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దష్టికి తీసుకురావాలని సూచించారు. నేరాల నివారణకు కృషి చేయాలని అన్నారు. సమస్యలు జర్నలిస్టుల దష్టికి ఎక్కువగా వస్తాయని, వాటి పరిష్కార మార్గంలో పోలీసుల సహాయ సహకారాలు తీసుకోవాలని సూచించారు. నేరాలను నివారించేందుకు జర్నలిస్టులే ప్రజలను చైతన్యం చేయాలని తెలిపారు. డీసీపీని కలిసిన వారిలో గుగులోతు దేవోజి నాయక్, ధారావతు అశోక్ నాయక్, ధారావత్ సురేష్ నాయక్, మాలోతు రాజు నాయక్ పాల్గొన్నారు.

డీసీపీని కలిసిన సేవాలాల్ సేన కమిటీ

నవతెలంగాణ-పాలకుర్తి/జనగామ



జనగామ డీసీపీగా రాజమహేంద్ర నాయక్ ఇటీవలే బాధ్యతలు స్వీకరించడంతో మంగళవారం సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జనగామ జిల్లా అధ్యక్షులు ధారావత్ శంకర్ నాయక్, ఉపాధ్యక్షులు బానోత్ మహేందర్ భూక్య రాజు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర రంగయ్య నాయక్, కబడ్డీ అసోసియేషన్ కోఆర్డినేటర్ తేజావత్ మోహన్ నాయక్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి బానోత్ అశోక్ , నర్మెటా మండల అధ్యక్షులు ధరావత్ రమేష్, తరిగొప్పుల మండల అధ్యక్షులు అలపతి నాయక్, దేవరుప్పుల మండల అధ్యక్షులు కునుసోత్ బిక్కు నాయక్, రఘునాథపల్లి మండల అధ్యక్షులు బానోతు విజయ్ కుమార్, నర్మెటా మండల ఉపాధ్యక్షులు బానోత్ రమేష్, నర్మెటా మండల ఆర్గనైజ్ సెక్రెటరీ మాలోత్ భీమ్ సింగ్, , బానోత్ సుమన్, మల్కపేట గ్రామ అధ్యక్షులు బానోత్ సురేష్ నాయక్, బానోత్ చంటి నాయక్ ,లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

తండాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు..

నవతెలంగాణ-తరిగొప్పుల

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశం ప్రకారం అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి టీఎస్ ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం అనే మాట ప్రకారం జనగామ డిపో మేనేజర్ వి.జ్యోత్స్న , జనగామ డిపో కంట్రోలర్ టి.బాల శివారెడ్డి రాజ్ కుమాంట్ మండలానికి సహకరిస్తూ మండల కేంద్రంలో గల మారుమూల తండాలు బోజ్యా నాయక్ తండ , కొత్త తండా, మాన్సింగ్ తండా, సోమ్లాతండ వాచ్య తండా గ్రామపంచాయతీ, బాల్య భూక్య తండా, బంజరుపల్లి, అంకుశపురం ,సోలిపురం గ్రామాలో ఉన్నటువంటి ప్రజల కొరకు , వారి బాధలను అర్థం చేసుకొని , డిపో మేనేజర్ తో మాట్లాడి, కొమ్మూరి ప్రతాపరెడ్డి ఈ సౌకర్యం కల్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గారి ఆధ్వర్యంలో మంగళశారం సాయంత్రం ఐదు గంటలకు కొబ్బరికాయలు కొట్టి బస్సు సౌకర్యాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గారు, మండల జనరల్ సెక్రెటరీ పింగిళి ఇంద్రా రెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షుడు మంద చంద్రయ్యయ, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ కొయ్యాడ రాజ్ గౌడ్ , సీనియర్ యూత్ నాయకులు సుంకర అనిల్, బొజ్యా తండ అధ్యక్షుడు లౌడియా తిరుపతి, హరిలాల్ ,బీమా నాయక్, కొత్త తండా అధ్యక్షుడు బానోత్ రమేష్ నాయక్, మాన్సింగ్ తండా అధ్యక్షుడు లకావత్ రవి, కత్తుల కొమురయ్య, అంక్షపూర్ అధ్యక్షుడు మాదాసు బిక్షపతి, మండల ఉపాధ్యక్షుడు కత్తుల సాయి రెడ్డి, బైకాని బాలరాజు, కోయ్యడ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్ని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా విజయవంతం చేశారు.

రైతు నేస్తంపై రైతులకు అవగాహన సదస్సు

నవతెలంగాణ-కొడకండ్ల

ప్రభుత్వం రైతు నేస్తంలో భాగంగా మంగళవారం రైతు వేదిక లో దృశ్య శ్రావణమాధ్యం ద్వారా రైతులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు గ్రామాలలో రైతు నేస్తం ద్వారా రైతులకు ఐదు ఎకరాల్లో లోపు రైతులకు రైతుబంధు ఇవ్వాలని సేద్యం చేసిన భూములకు మాత్రమే రైతులకు రైతుబంధు ఇవ్వాలని రైతులు కొంతమంది అధికారులు దష్టికి తెచ్చారు. గత ప్రభుత్వం చెట్లకు గుట్టలకు బోళ్లకు వెంచర్లకు మాత్రమే రైతుబంధు ఇచ్చేదని ఆ తరహాలో కాకుండా సేద్యం చేస్తున్న రైతులకు మాత్రమే రైతుబంధు ఇవ్వడంతో పాటు రైతు భరోసా కూడా ఇవ్వాలని అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల రికార్డుల పరిశీలన

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలో వివిధ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల రికార్డులను మంగళవారం ఏపీవో కార్యాలయంలో డిఆర్డిఏ పిడి మొగిలి అప్ప ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ విజిట్ కార్యక్రమాలు ఉన్నందున వారం రోజులలో ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న పనుల రికార్డులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. లేనియెడల ఫీల్డ్ అసిస్టెంట్ తో పాటు వివిధ హెూదాల్లో ఉన్న అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కుమారస్వామి టి ఏ లు తదితరులు పాల్గొన్నారు.

'నవతెలంగాణ' ఎఫెక్ట్..12 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-గార్ల



'ఆగని రేషన్ బియ్యం అక్రమ దందా.. అనే శీర్షికతో "నవతెలంగాణ" దినపత్రికలో ప్రచురితమైన కథనానికి పోలీసులు స్పందించారు. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మర్రి గూడెం క్రాస్ రోడ్డులో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సమీపంలోని సరిహద్దు తండా లో ఓ చెట్టు క్రింద అక్రమంగా కొనుగోలు చేసి నిల్వ ఉంచిన 28 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అక్రమంగా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసిన కారే పల్లి మండలం మేకల తండా కు చెందిన భూక్య రమేష్, మాళోత్ రమేష్ లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఘనంగా వెంకటేశ్వర స్వామి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



శ్రీ భూ నీలా సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో శ్రీమాన్ కిడాంబి నరసింహన్ దేశికన్ కృష్ణకిషోర్ త్రిపాఠి స్వామి బృందం ఆధ్వర్యంలో సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బ్రహ్మోత్సవాలు, కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు ఆశీర్వచనము, తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించారు. అనంతరం కళ్యాణానికి వచ్చిన భక్తులకు దేవాలయంలో మహాఅన్న ధానం , యాగశాలలో హెూమము శ్రీవారి అశ్వ వాహన సేవ దేవాలయం నుండి మోహన్ టాకీస్ వరకు ఊరేగింపు కోళాటాలతో వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు వినయ్ మిశ్రా ఆలయ ధర్మకర్తలు వోలం రాజేశ్వర రావు,బచ్చు పరమేశ్వర్ రావు చల్లా శ్రీనివాస్ రెడ్డి వద్దిరాజు దేవేందర్ అంబటి మహేందర్ రెడ్డి ,వోలం చంద్రమోహన్, బాణాల నాగరాజు,లక్కాకుల నర్సయ్య ,వొలం శ్రీనివాస రావు, శ్రీ రాం సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం తరగతులను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం మండల సీపీఎంమండల కమిటీ సమావేశం కామ్రెడ్ గొడిశాల వెంకన్న అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి మండల నిర్మాణ బాధ్యులు కామ్రేడ్ గునిగంటి రాజన్న ముఖ్య అతిథిగా హాజరై దేశంలో మూడవసారి బిజెపి అధికారం లోకి వచ్చింది. గతంలో ప్రజలకిచ్చిన వాగ్దానాలు విస్మరించడం వల్ల ఇటివల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. గతంలో 404 సీట్లు గెలిచిన మోడీ ప్రభుత్వం ఈసారి 240 కి పడిపోయిందన్నారు. ఇప్పటికైనా రైతుల, కార్మికుల, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం దిశగా పరిపాలన ఉండాలని, లేనిపక్షంలో మైనార్టీ ప్రభుత్వం మంట కలిసి పోక తప్పదని ప్రభుత్వం మీద రాజన్న మండిపడ్డారు. వచ్చే మాసంలో 3, 4, 5 తేదీలలో కేసముద్రంలో జరిగే సీపీఎంపార్టీ జిల్లా తరగతులను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి మోడం వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు పాపారావు, తాడబోయిన శ్రీశైలం, బొబ్బల యాకుబ్ రెడ్డి, అల్బుగొండ సావిత్ర, పోతర బోయిన ఉప్పలయ్య ముద్ర కోళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులివ్వాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

అర్హులైన పేదలందరికీ తక్షణమే కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా చేయాలని నిత్యవసర వస్తువులను పేదలకు రేషన్ షాప్ ద్వారానే అందివ్వాలని రేషన్ డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ లతో ప్రగశీల యుజన సంఘం పి వై ఎల్ ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో మహబూబాబాద్ తహసీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు సామ పాపయ్య, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి సామ రజిత పిఓడబ్ల్యూ పివైఎల్ నాయకులు తెల బోయిన కృష్ణ గువ్వ శ్రీను కందుకూరి శ్రీను, కళ్యాణ్ రాము పట్టాభి మల్లేశం, కూరపాటి కళ్యాణి, భూక్య కల్పన, మునిత సరిత జంపాల ఉపేందర్ పాల్గొన్నారు.

కేవీపీఎస్ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

రాజ్యాంగ రక్షణ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం దళితుల హక్కుల సాధన కోసం జూలై 21.22 తేదీలలో మహబూబాబాద్ కేవీపీఎస్ జిల్లాస్థాయి సామాజిక చైతన్య శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి తెలిపారు మంగళవారం మహబూబాబాద్ జిల్లా స్థాయి సమావేశం కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చింత ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది. అనంతరం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి మాట్లాడుతూ అనేక ప్రజా సామాజిక ఉద్యమాలకు చేయూతనిచ్చిన మహబూబాబాద్ ప్రజానీకం కెవిపిఎస్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులకు జయప్రదానికి సంపూర్ణంగా సహకారం అందించాలని సామాజిక ఉద్యమాలను బలపరచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేవీపీస్ జిల్లా నాయకులు మందుల మహేందర్ శేషం ప్రశాంత్ పులిపాక నాగరాజ్.ధారావత్ మల్లేష్ సోమవారపు ఎల్లయ్య మచ్చ వెంకన్న పెంటిక వెంకట్ రాములు పోలే పొంగు ప్రసాద్ ఖాదర్ బాబా జానీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర క్రీడా పాఠశాలలకు ఏడుగురు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలలో 4వ తరగతిలో విద్యార్థుల ప్రవేశానికి మంగళవారం కురవి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో కురవి మండల స్థాయిలో ఏడుగురు విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది అని కురవి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి వహీద్ చెప్పారు . ఈ కార్యక్రమంలో మొత్తము 30 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో నుండి చేగువేరా, అమత ,మంజుల ,మేఘమాల , కార్తీక్, అశ్విత్ ,గాంధర్విక ఏడుగురిని మాత్రమే జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు మీ ఎంపిక ప్రక్రియలో కురవి ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాగం వీరభద్రం తో పాటు కురవి మండల వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు ప్రేమ్ కుమార్ ,జ్యోతి, కాశీనాథ్, సునీల్,కమల్ కిషోర్ భారతి పాల్గొన్నారు.

కాలువ పూడికతీత పనులు ప్రారంభం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని గౌరారం గ్రామపంచాయతీ వినోబా నగర్ లోని తులారం ప్రాజెక్టు ఆయకట్టు కాలువ పూడిక తీత పనులు మంగళవారం ప్రారంభించారు. గత నెల రోజుల క్రితం ఆయకట్టు రైతులు సోసైటి చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల శ్రీనివాస్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసి ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభం అవుతున్నాయని, తులారం కాలువ గుండా నీరు రైతుల పొలాలకు వచ్చే పరిస్థితి లేదని పూర్తిగా పూడికతో నిండి వున్నాయి కనుక వెంటనే కాలువ లో వున్న పూడిక తీపించి ఆయకట్టు రైతులకు నీళ్ల అందించాలని కోరారు. ఈ విషయం పై స్పందించిన ఎమ్మెల్యే జేసీబి తో కాల్వ పూడిక పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయకట్టు రైతులు ఇల్లందు ఎమ్మెల్యేకు ఈబుతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినోబానగర్, గౌరారం, బాలజీపేట ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కు పంపిణీ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బోల్లపల్లి గ్రామానికి చెందిన ప్రమాదవశాత్తు మృతి చెందిన బానోత్ గణపతి వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరపున రూ.రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భీమ్ వెంకటకృష్ణారెడ్డి చేతులమీదుగా మంగళవారం అందజేశారు ఈ సందర్భంగామహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ కు, మండల పార్టీ నాయకులకు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకటకష్ణారెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ ,గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు హరి, సొల్లేటి వెంకటాచారి ,అజ్మీర రవి ,బానోత్ రాజన్, చీర శ్రీనివాస్ మాలోత్ బీమా, మంగ మహేందర్, గుగులోతు ఈరు ,హెచ్ శ్రీనివాసు ,బానోత్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీల పై జరుగుతున్న దాడులను అరికట్టాలి

నవతెలంగాణ-బయ్యారం

స్త్రీ పురుష సమానత్వం కై పోరాడాలని, స్త్రీల పై జరుగుతున్న దాడులను అరికట్టాలని పిఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్ కవిత, ఎండి కవితలు అన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) మండల మహాసభ మంగళవారం మండలంలోని వెంకట్రాంపురం దొరన్న స్మారక భవనంలో బొల్లం సోమక్క అధ్యక్షతన నిర్వహించచరు. ఈ సభలో వారు మాట్లాడుతూ..దేశంలో, రాష్ట్రంలో మహిళల పై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వీటిని అరికట్టడంలో, మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయని అన్నారు. మహిళల పై వివక్షత, దాడులకు, దౌర్జన్యాలకు, హత్యలకు వ్యతిరేకంగా స్త్రీ, పురుష సమానత్వం కై మహిళలందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ సభలో కొండ సాయమ్మ, ఈడబోయిన సుగుణ, ఎర్రమళ్ళ మంగమ్మ, మొగలగాని నాగమణి, కన్నెబోయిన లత, బచ్చలి రత్న, యాదమ్మ, ఉపేంద్ర, అండమ్మ, కవిత, అనసూర్య, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి





నియోజకవర్గంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి
రివ్యూ సమావేశంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గస్థాయి మిషన్ భగీరథ, ఆర్ అండ్ బి అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీల్లో, గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, వచ్చేది వానకాలం కావున తాగునీటి పైపులైన్లు లీకేజీ కాకుండా, తాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరగకూడదని అధికారులను ఆదేశించారు. తాగునీటి సమస్య ఎక్కడైనా ఉంటే తక్షణమే స్పందించి అక్కడ ఏమి అవసరమో అది ఏర్పాటు చేయాలని అన్నారు. బోర్లు వేయడం ఏమైనా అవసరం ఉంటే తమ దష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం ఆర్ అండ్ బి శాఖపై రివ్యూ నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గం లో మూడు డబల్ రోడ్డులు ఇప్పటికే పూర్తి అయి ఉన్నాయని జనగామ ఈఈ హుస్సేన్ ఎమ్మెల్యే దష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గంలో చిన్నచిన్న రోడ్లకు ప్రతిపాదనలు అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ కష్టారెడ్డి, మహబూబాబాద్ ఇంట్రా గ్రిడ్ ఈఈ సురేందర్, వరంగల్ ఇంట్రా ఈఈ వెంకటరమణ రెడ్డి, జనగామ ఇంట్రా ఈ ఈ శ్రీకాంత్, గ్రిడ్ ఈఈ శ్రీనివాస్, పాలకుర్తి గ్రిడ్ డీఈ శ్రీనివాస్, ఇంట్రా డి ఈ సంధ్య, తొర్రూరు ఇంట్రా డి ఈ శ్రీనివాస్, గ్రిడ్ డి ఈ స్వామి దాస్, పాలకుర్తి ఏ ఈ ప్రజ్వల్, తొర్రూరు ఏఈ వెంకటేశ్వర రెడ్డి, ఆర్ అండ్ బి జనగామ ఈ ఈ హుస్సేన్, డి ఈ జీవన్ కుమార్, ఏఈ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి..ఉపాధి కల్పన కు పెద్దపీట
లక్ష్యం స్వచ్ఛంద సంస్థ సేవలు ప్రశంసనీయం
పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

పెద్దవంగర:

రాష్ట్ర ప్రభుత్వం, నాబార్డ్ ప్రోత్సాహకాల తో పాటు, లక్ష్యం స్వచ్ఛంద సంస్థ సహకారాన్ని సద్వినియోగం చేసుకుని, మహిళలు స్వశక్తితో ఆర్థిక స్వావలంబన సాధించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో మంగళవారం నాబార్డ్ సహకారంతో సొసైటీ ఫర్ లక్ష్యం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వాల్యూ ఎడిషన్ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇన్ బుల్లెట్స్ ఉత్పత్తులు, వినియోగం, మార్కెటింగ్ పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం ఎంపీపీ ఎర్ర సబిత వెంకన్న, నాబార్డ్ ఎంజీఎం చంద్రశేఖర్ తో కలిసి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఉపాధి కల్పన కు పెద్దపీట వేస్తామని అన్నారు. ప్రజలు చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. గ్రామీణాభివద్ధి లో రాష్ట్ర ప్రభుత్వం, నాబార్డ్, ఎన్జీవో సంస్థలు అందిస్తున్న పాత్ర ఎంతో కీలకమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో లక్ష్యం స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఎన్జీవో సంస్థలకు పూర్తిగా తోడ్పాటు అందిస్తామని చెప్పారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో అభివద్ధి సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తుందని పేర్కొన్నారు. త్వరలోనే రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయనున్నామని తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను నా దష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి కషి చేస్తానని చెప్పారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న 210 మంది మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. లక్ష్యం సీఈఓ తల్లూరి లత మాట్లాడుతూ.. మిల్లెట్ ఆహార ఉత్పత్తుల తయారీకి నాబార్డ్ అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పౌష్టికాహారం ప్రాముఖ్యత, వినియోగంపై అవగాహన కల్పిస్తూ, లక్ష్యం సంస్థ ఆధ్వర్యంలో మిల్లెట్ తయారీ పై మహిళలకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మహిళలు మా శిక్షణ ను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్థిరపడాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మిల్లెట్ స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో సైంటిస్ట్ ప్రశాంతి, ఇండియా బ్యాంక్ మేనేజర్ మధు, ఎంపీడీవో వేణుమాధవ్, ఆర్ఐ భూక్యా లష్కర్, వైస్ ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన రాజు యాదవ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, యూత్ మండల అధ్యక్షుడు బీసు హరికష్ణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, బెడద మంజూల, చిలుక సంపత్, సీసీ పద్మ, సుధాకర్ ఏఈఓ యశస్విని, చందన తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జికి శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలి

డీఆర్ఎంకు వినతి

నవతెలంగాణ-గార్ల



మండల కేంద్రంలోని జీవంచిపల్లి గ్రామానికి వెళ్లే రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయని వెంటనే రైల్వే అండర్ బ్రిడ్జికి శాశ్వత మరమ్మత్తులు చేపట్టి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రైల్వే ప్రయాణికుల కమిటీ సభ్యులు రైల్వే శాఖ డీఆర్ఎం భరతేష్ కుమార్ జైన్ ను కోరారు. డోర్నకల్ రైల్వే స్టేషను ఆకస్మిక తనిఖీ నిమిత్తం వచ్చిన సికింద్రాబాద్ రైల్వే డివిజనల్ మేనేజర్ కు మంగళవారం గార్ల రైల్వే స్టేషను ప్రయాణికుల కమిటీ అధ్వర్యంలో రైల్వే స్టేషను పరిధిలోని పలు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు.గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మాణం చేసిన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం లో సంబంధిత కాంట్రాక్టర్ పనులను అసంపూర్తిగా వదిలివేయడం వలన ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.అండర్ గ్రౌండ్ క్రింద అసంపూర్తిగా వదిలి వేసిన పనుల వలన సుమారు గా మూడు మీటర్ల వరకు నీరు నిల్వ ఉండటం వలన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, కొన్ని సందర్భాలలో నీటి నిల్వ వలన ప్రయాణికులు జారీ పడిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. లైటింగ్ లేక రాత్రి సమయంలో ప్రయాణికులు బ్రిడ్జి క్రింద నుండి వెళ్లడానికి భయభ్రాంతులకు గురౌతున్నారని తక్షణమే బ్రిడ్జి కి శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో రైల్వే ప్రయాణికుల కమిటీ కన్వీనర్ కందునూరి ఈశ్వర్ లింగం, సభ్యులు పానుగంటి రాధాకష్ణ, కందునూరి శ్రీనివాస్, ఏసుమల్ల రాజశేఖర్,బాదం రాజేష్,ఎస్.ప్రభాకర్,భరత్,బబ్లూ,బోర్డు సభ్యులు ఖాదర్ బాబా, మైన్ పాషా తదితరులు ఉన్నారు.

విద్యారంగ అభివృద్ధికి పాటుపడాలి: డీఈవో

నవతెలంగాణ-మహబూబాబాద్



ఉపాధ్యాయులు విద్యారంగా అభివృద్ధికి పాటు పడాలని డీఈఓ రామారావు అన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులలో భాగంగా మహబూబాబాద్ మండలం నుండి స్కూల్ అసిస్టెంట్స్, పిఎస్ హెచ్ఎం, లాంగ్వేజ్ పండిట్స్ గా పదోన్నతి పొందిన 32మంది టిపిటిఎఫ్ సభ్యులకు మంగళవారం మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. టీపీటీఎఫ్ మహబూబాబాద్ మండల అధ్యక్షులు రాచకొండ ఉపేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి పి రామారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు కే యుగేందర్, తిరుమల బిక్షం, ఎం కవిత, ఎస్ దుర్గయ్య, వై యాకయ్య, నాయిని సుధాకర్,కె వెంకటేశ్వర్లు, జె వెంకయ్య,జి మంజు భార్గవి, సజ్జనము విద్యాసాగర్,ఏ గోవర్ధన్, సుక్క ఉప్పలయ్య, బలాష్టి రమేష్, జి ప్రకాశం, గంగాధర శ్రీనివాస్, కొత్త వెంకటేశ్వర్లు, జి నాగరాజు బి జబర్ లాల్, జి బిక్షపతి తదితరులను అభినందిస్తూ శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు వారి పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమమైన బోధనను అందజేసి విద్యారంగ అభివద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత, జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు, జిల్లా బాధ్యులు సోమ విష్ణువర్ధన్ చీకటి ఉపేందర్, పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణ దాతలు కావాలి

కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి

నవతెలంగాణ-మరిపెడ



అత్యవసర సమయాల్లో మనిషి ప్రాణాలు కాపాడటానికి రక్తం అవసరం ఎంతగా ఉంటుందని, ప్రతి ఒక్కరు ఏడాదిలో 3 లేదా 4 సార్లు రక్త దానం చేయొచ్చని కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి అన్నారు. మంగళవారం పెండ్లి రఘువీరా రెడ్డి జన్మదినం సందర్భంగా మండలానికి చెందిన యువ నాయకులు, యువ కార్యకర్తల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రక్త దానం చేశారు. అనంతరం కార్యకర్తలు, పార్టీ నాయకుల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో సమారు 40మంది వరకు రక్త దానం చేశారు. అనంతరం మండల నాయకుడు బురహాన్ పురానికి చెందిన నల్లు శ్రీకాంత్ రెడ్డి జన్మదినం కావటంతో ఇద్దరు కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, జిల్లా మైనార్టీ నాయకులు ఎండీ అఫ్సర్, బోర గంగయ్య, జిల్లా నాయకుడు కొంపెల్లి సురేందర్ రెడ్డి, ప్రజాపతి అలువాల ఉపేందర్, ఎడ్జెర్ల గ్రామపార్టీ అధ్యక్షుడు గోపి మధు, తేజావత్ నెహ్రూ, తానంచర్ల ఎంపీటీసీ రమేష్, రాచకొండ అంజి, యువ నాయకులు కుడితి నర్సిరెడ్డి, అక్కినపల్లి సాయి, విజయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అనాధ ఆశ్రమంలో.. పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-ఇనుగుర్తి



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అనాధ ఆశ్రమంలో స్థానిక మండల కేంద్రానికి చెందిన అవుల సందీప్ కుమారుడు లిశాంత్ పుట్టినరోజు వేడుకలను అనాధ పిల్లలతో ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆశ్రమంలో నిత్యవసర సరుకులు మరియు పిల్లలతో కలిసి కేక్ కటింగ్ చేశారు. చిన్నారులతో కలిసి పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాళ్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రాంపురం సొసైటీ డైరెక్టర్ సత్యనారాయణ మృతి

నవతెలంగాణ-గార్ల



వ్యవసాయ పరపతి సంఘం రాంపురం సొసైటీ డైరెక్టర్, సినియర్ రాజకీయ నాయకులు పతంగి సత్యనారాయణ(70) మంగళవారం అకస్మాత్తుగా మృతి చెందారు. సత్యనారాయణ గత నాలుగు సార్లు రాంపురం సొసైటీ డైరెక్టర్ గా ఎన్నిక అవుతూ వచ్చారు.గార్ల, రాంపురం గ్రామాలకు చెందిన రైతులతో సత్యనారాయణ మంచి సంబంధాలను కలిగి ఉన్నారు. సత్యనారాయణ మృతదేహంపై సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సొసైటీ డైరెక్టర్‌లు, పుర ప్రముఖులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఆటోను ఢీకొట్టిన కారు. ఆటో డ్రైవర్ మృతి

నవతెలంగాణ-నెల్లికుదురు



వెనుక నుంచి ఆటోను ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ కం ఓనర్ మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన హనుమాన్ల సుధాకర్ రెడ్డి యధావిధిగా తొర్రూరు బ్రెడ్ కంపెనీ నుంచి తన సొంత ఆటోలో పరిసర మండలాల లోని షాపుల కు సరఫరా చేస్తాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం తొర్రూరు నుంచి నెల్లికుదురుకు వస్తున్న క్రమంలో కాచికల్ ఇటిక బట్టీల సమీపంలో కారు వెనుక నుంచి వేగంగా వస్తూ ఢీ కొట్టింది. దీంతో ఆటో కు చెందిన సుధాకర్ రెడ్డి తీవ్రగాల గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కారు డ్రైవర్ పరారైనట్లు చెప్పారు.మృతుని భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. డెడ్ బాడీని పోస్టుమార్టం కోసం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు.

నకిలీ విత్తనాలు.. ఎరువులను అరికట్టాలి

నవతెలంగాణ-తొర్రూరు

మార్కెట్‌లో చలామణి అవుతున్న నకిలీ విత్తనాలు ఎరువులను తక్షణమే అరికట్టాలని ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షులు కోడుగుల లింగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ ఏఐకేఎంఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు గొడిశాల మనోజ్, పసినార వినయ్ ఎల్లయ్య,రాములు,దర్గయ్య కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతిచెందిన కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి: సీఐటీయూ

నవతెలంగాణ-తొర్రూరు

అనారోగ్యంతో మృతి చెందిన మున్సిపల్ కార్మికుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు డిమాండ్ చేశారు.తొర్రూరు పురపాలక సంఘం కార్యాలయంలో గత 20 సంవత్సరంల నుండి అనేక సేవలందించిన మంగళపల్లి బూడిద శ్రీను సోమవారం సాయంత్రం మృతి చెందడం జరిగిందని మంగళవారం మృతుని కుటుంబాన్ని సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్, మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూడిద శ్రీను కుటుంబానికి ఎల్లవేళలా సిఐటియు అండగా ఉంటుందని అన్నారు. మున్సిపల్ కార్యాలయం నుండి ఈపీఎఫ్ నుండి రావాల్సిన రూ.10 లక్షలు వచ్చే విధంగా చూస్తామని, మృతుని కుటుంబానికి ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు వెంకట్రాం నరసయ్య, సిఐటియు మండల కన్వీనర్ జమ్ముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ- దంతాలపల్లి

ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడు జారిపడి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని బిరిశేట్టిగూడెం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గీత కార్మికుడు గండి వెంకన్న రోజు మాదిరిగానే వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కారు, ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి అతని చికిత్స నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు గాయపడిన వెంకన్నకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు తండా చిన్న రాములు, తదితరులు కోరుతున్నారు.

వ్యవసాయకూలీలకు సమగ్ర వేతన చట్టం తేవాలి

నవతెలంగాణ-దంతాలపల్లి

భారతదేశవ్యాప్తంగా వ్యవసాయ రంగం మీద ఆధారపడ్డ కూలీలకు సమగ్ర వేతన చట్టం తేవాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. మంగళవారం దంతాలపల్లి ఎమ్మార్వో ఆఫీస్ లో ప్రతినిధి బృందంగా వినతిపత్రం ఇచ్చారుఈకార్యక్రమంలో లిఅఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం తొర్రూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి సిగ్గం యాకయ్య తో పాటు లిఉప్పలయ్య నాగయ్య వెంకన్న లింగయ్య ప్రవీణ్ శ్రీను యాకయ్య తదితరులు పాల్గొన్నారు

నామమాత్రంగానే ఎరువుల షాపుల తనిఖీలు

నవతెలంగాణ- దంతాలపల్లి

వానాకాలం పంట సమయం ప్రారంభమై రోజులు గడుస్తున్నా రైతులకు మాత్రం ఎరువులు, విత్తనాలపై అవగాహన తూతూ మంత్రంగానే కొనసాగుతుంది. ఏ ఏ భుసారవంతమైన పొలాల్లో చెలకల్లో ఏ విత్తనాలు వేసుకోవాలో, కనీసం అవగాహన కల్పించాల్సిన అధికారులు కల్పించకుండా మండల కేంద్రాలకు వచ్చినప్పుడు తూతూ మంత్రంగానే షాపుల వద్దకు వెళ్లి ఫోటోలకు ఫోజులిస్తూ తనిఖీలు నిర్వహిస్తు దాటేస్తున్నరూ. ఇప్పటికైనా సంబంధిత పై అధికారులు కింది స్థాయి అధికారులు చేసే పని విధానాలపై పూర్తి విచారణ చేపట్టి రైతులకు మేలు చేసే విధంగా అధికారులు పనిచేసే విధంగా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అశ్రమ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ -మరిపెడ



మరిపెడ ఆశ్రమ పాఠశాలలో నెలకోన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మరిపెడ మండల కేంద్రములోని బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు తెరిచి ఇన్ని రోజులు అవుతున్నా ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయ్యరు. సరిపడ టీచర్లు లేక విద్యార్థులకు ఇబ్బందిగా మారింది అన్నారు..నీటి సమస్య ఉండడం వలన విద్యార్థులకు స్నానం చేయడానికి వీలు లేదన్నారు.విద్యార్థులకు స్కూల్ యూని ఫాం కూడా ఇవ్వలేదన్నారు. బాత్రూం లు కూడా సరిగ్గా లేవన్నారు. పాఠశాలలు తెరిచి ఇన్ని రోజులు అవుతున్న సమస్యలతో విద్యార్థులు సతమతావుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గందసిరి జ్యోతి బసు, మహేష్, నవీన్ పాల్గొన్నారు.

అక్రమ పట్టాలు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలి

తహసీల్దార్‌కు దళితుల వినతి

నవతెలంగాణ-వెంకటాపురం

దళితుల భూమి అక్రమ పట్టా పొందిన గిరిజనేతరులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం అంబేద్కర్‌నగర్ దళితులు తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అంబేద్కర్‌నగర్ కోసం జమిందార్ రెండెకరాల భూమిని కేటాయించినట్టు గుర్తు చేశారు. ఆ భూమిని గిరిజనులు వారి అవసరాలకు వినియోగిస్తున్నారని అన్నారు. ఈ భూమిపై కన్నేసిన మండల కేంద్రానికి చెందిన గిరిజనేతరులు అక్రమంగా పట్టా చేసు కున్నట్లు ఆరోపించారు. విచారణ జరిపి ఆ భూమి దళితులకు కేటాయించాలని కోరారు. గ్రామస్థులు, కోగిల మాణిక్యం, రమేష్, పోశాలు, సమ్మయ్య కిరణ్, శివ, నర్సింహరావు, తదితరులు పాల్గొన్నారు.





రైతు భరోసా ప్రక్షాళనపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

నవతెలంగాణ - పర్వతగిరి

వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆధ్వర్యంలో రైతు భరోసా ప్రక్షాళన పై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మార్వోలతో కలిసి రైతు భరోసా ప్రక్షాళన ఎన్ని ఎకరాల రైతులకు రైతుభరోసా తదితర విషయాలపై రైతులు, నాయకుల దగ్గరి నుంచి పలు సూచనలు, సలహాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఐదు ఎకరాల వరకు పంటలపై ఖాస్తులో ఉన్న రైతులను గుర్తించి అనర్హులకు రైతు భరోసా ఇవ్వద్దనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందని చెప్పారు.అర్హులైన రైతుల కోసం ప్రక్షాళన అవరమని తెలిపారు.

ఘనంగా ఏఐఎస్‌బి 74వ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏఐఎస్‌బి 74వ ఆవిర్భావ వేడుకలను మంగళవారం ఎల్బీనగర్ లో ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాకిమ్ నవీద్ హాజరై జెండా ఆవిష్కరించి మాట్లాడారు. 1951లో పశ్చిమ బెంగాల్ లో ఏర్పడిన ఏఐఎస్బి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. విద్య రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలుకుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాల, యూనివర్సిటీ లలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ రూ. 7వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని అరికట్టడానికై ఫీజు నియంత్రణ చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్బి జిల్లా కన్వీనర్ రోహిత్ నాయకులు ప్రవీణ్, అఖిల్, హూరా?న్, యాకూబ్, రవి, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి వర్తక సంఘం సన్మానం

నవతెలంగాణ-మంగపేట

మంగపేట ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న టీవీఆర్ సూరిని మండల కేంద్రం వర్తక సంఘం నాయకులు మంగళవారం కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై టీవీఆర్ సూరి మాట్లాడుతూ మండలంలోని వర్తకులంతా పోలీస్ శాఖకు అనుబంధంగా ఉంటూ సహకరించాలన్నారు. మండల కేంద్రంతో పాటు వర్తకంగా ఎదుగుతున్న గ్రామాల్లోని వర్తకులు దొంగతనాల నిరోధానికి షాపుల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చూసించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కొమరగిరి కేశవరావు, ఉపాధ్యక్షులు సిద్ధంశెట్టి వెంకటేశ్వర్లు, మన్నెం మాలాద్రి, బొల్లా ప్రసాద్, సయ్యద్ హుస్సేన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కార్మికులకు వైద్య శిబిరం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

తెలంగాణ ప్రభుత్వ కార్మిక శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో సుమారు 250 మంది నమోదిత కార్మికులుండగా, ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 40 మంది శిబిరానికి హాజరై పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరంలో సిబ్బంది రక్త, మూత్ర,బిపి,బ్లడ్ షుగర్,థైరాయిడ్,హెచ్ఐవి,తదితర 16 రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.రమాదేవి, వైద్య సిబ్బంది ఫెల బోటమిస్ట్ లు తునికి వంశీకృష్ణ,సౌజన్య,రాంప్రకాష్ పాల్గొన్నారు.



'రాహుల్‌గాంధీ'కి మంత్రి సీతక్క సన్మానం

నవతెలంగాణ - ములుగు

ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క శాలువాతో సత్కరించారు. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ ల ప్రమాణ స్వీకారానికి హాజరైన మంత్రి సీతక్క కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రమాణ స్వీకారం అనంతరం ఆయనను కలిసి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ దేశ ప్రజల కోసం ప్రశ్నించే గొంతుకై పేద ప్రజల పక్షాన పార్లమెంట్ లో తన గొంతును వినిపించి ప్రజలకు అండ దండగా రాహుల్ గాంధీ ఉంటాడని పేదల కష్టాలు తెలిసిన నాయకుడు రాహుల్ గాంధీకి తోడుగా దేశ ప్రజలు ఉంటారని మంత్రి సీతక్క అన్నారు.

రాజుపేటలో ' సేఫ్ బ్యాక్ టు స్కూల్ ' ర్యాలీ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రాజుపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు మంగళవారం ' సేఫ్ బ్యాక్ టు స్కూల్ ' అనే నినాదంతో గ్రామంలోని ప్రధాన రహదారితో పాటు గ్రామ ముఖ్య కూడళ్లతో ర్యాలీ నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ, బాల రక్షా భారత్, ప్యూర్ ఫ్లే సంస్థల ఆధ్వర్యంలో సుమారు వంద మంది విద్యార్థులు ర్యాలీలో పాల్గొని బడిఈడు పిల్లలందరు ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలంటూ నినదించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు బానోతు బాలాజీ మాట్లాడారు. పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలకు పంపి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. బాల రక్ష భారత్ సంస్థ ప్రతినిధి కటారి రమేష్, ఉపాధ్యాయులు వీరనారాయణ, జమున, రాజ్యలక్ష్మి, పావని, పద్మ, సుజాత, మహదేవి, రామారావు, శివనాగేంద్ర ప్రసాద్, నాగమణి, గణేష్, గుండాల శ్రీనివాస్, అల్లం శ్రీనివాస్, పోషన్న, ప్రమీల, సురేందర్ పాల్గొన్నారు.

పనుల్లో వేగం పెంచాలి : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ - ములుగు



200 పడకల ఏరియా ఆసుపత్రి చివరి దశ నిర్మాణ పనులలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్ మహేందర్ జి తో కలిసి ప్రేమ్‌నగర్ లోని ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చివరి దశ నిర్మాణ పనులలో వేగం పెంచాలని, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తాత్కాలికంగా ఈ భవనం లో మెడికల్ కళాశాల కు కేటాయించగా 2024 - 2025 విద్య సంవత్సరనికి 50 మంది విద్యార్థులతో మొదటి సంవత్సరం తరగతులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. అనంతరం మెడికల్ కళాశాల కొరకు కేటాయించిన గ్రౌండ్ స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి ప్రభుత్వ స్థలాన్ని ఎవరైనా అక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆర్డీవో సత్య పాల్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బానోత్ మోహన్ లాల్, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీశ్వర్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్ పాల్గొన్నారు.

యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి : అదనపు కలెక్టర్ పి శ్రీజ

నవతెలంగాణ-ములుగు (కన్నాయిగూడెం)

అస్పిరేషనల్ బ్లాక్ కన్నాయిగూడెం మూడు నెలల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ అన్నారు. మంగళవారం అస్పిరేషనల్ బ్లాక్ కన్నాయిగూడెం మండల వైద్య అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పిేంషనల్ బ్లాక్ కన్నాయిగూడెం మండలానికి సంబంధించి మూడు నెలల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రతి వారం రివ్యూ సమా వేశాలను ఏర్పాటు చేసుకోవాలని ఎల్ఎంపి రిజిస్టర్ ఎప్పటికప్పుడు తనిఖీ చే యాలని వైద్యాధికారులకు ఆదేశించారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయతీ కార్యదర్శులు శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించి పరిసరాలను [illegible] తయారుచేసి సంబంధిత నివేదికను సమర్పించాలని పేర్కొన్నారు. కన్నాయిగూడెం మండలంలోని గంగుగూడెం , గుట్టల గంగారం గ్రామాలలోని గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పనులను పరిశీలించి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. తుపాకులగూడెం బ్యారేజ్ వద్ద జరుగుతున్నా సాండ్ బ్యాగ్స్ ఫిల్లింగ్ పనులను పరిశీలించారు. డాక్టర్ శ్రీకాంత్ ప్రోగ్రాం ఆఫీసర్, కన్నాయి గూడెం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ అభినవ్, డాక్టర్ ఉషారాణి, హెల్త్ సూపర్వైజర్లు ఏఎన్ఎం ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు

నవతెలంగాణ - ములుగు



విద్యా వ్యాపారం చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి కోరారు. మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్య అందించాలని ఆలోచనతో ఆయా కుటుంబాలు తల్లిదండ్రులు, వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తున్నారని, ఇదే అదునుగా ప్రైవేటు విద్యా సంస్థలు పుస్తకాలు, బట్టలు, టై,బెల్టు లాంటి విద్యార్థులకు సంబంధించిన వస్తువులతో వేలకు వేల రూపాయల ధరలు పెడుతూ విద్యను వ్యాపారం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రయివేట్ స్కూల్ సర్వేలో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని బిట్స్ ప్రైవేట్ పాఠశాలలో కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో విద్యార్థుల పుస్తకాలు యూనిఫామ్ బట్టలు అమ్ముతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పుస్తకాలు యూనిఫామ్స్ ఇతర విద్యార్థులకు సంబంధించిన వస్తువులు ఏవీ అమ్మకూడదని నిబంధనను జారీ చేసినా బేఖాతర్ చేస్తున్నార ని అన్నారు.ములుగు కేంద్రంలోని బిట్స్ పాఠశాల ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తోందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకుపోయినప్పటికీ స్పందించడం లేదని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఆయా పాఠశాలను సిజ్ చేయాలని విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు విజయ్, శివ, రాకేష్, సాయి, కిషోర్ డివైఎఫ్ఐ నాయకులు దేవేందర్ సద్దాం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను అభివృద్ధి చేయాలి

నవతెలంగాణ - ములుగు



పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడీలను అభివద్ధి చేయాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. మంగళవారం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అంగన్ వాడీ కేంద్రాల అభివద్ధిపై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినతో కలిసి పాల్గొన్నారు. పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్‌వాడీ సెంటర్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను, జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, పిల్లలలో పోషక లోపం నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతి అంగన్ వాడీ కేంద్రంలో తాగు నీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మత్తు మొదలగు పనులు పూర్తి చేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న అంగన్ వాడీ శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఏక రూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జూలైలో అంగన్ వాడీ పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, అప్పటి వరకు నిర్దేశించిన పనులు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి గ్రామం, పట్టణ ప్రాంతాల్లో ఉన్న అంగన్ వాడీ టీచర్లు వారి పరిధిలో ఉన్న పిల్లల ఎదుగుదల గమనించాలని, అవసరమైన వారికి అదనపు పౌష్టికాహారం, పోషకాలు అందించాలని అన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఉన్న 1 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్ వాడి కేంద్రాలలో రిజిస్టర్ చేయించి వారికి రెగ్యులర్ గా పౌష్టికాహారం అందించాలని అన్నారు. శారీరక, మానసిక వైకల్యం ఉన్న పిల్లలకు దివ్యాంగ సర్టిఫికెట్ త్వరితగతిన అందించేందుకు సదరం క్యాంపులలో అవసరమైన మేర స్లాట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలలో మంజూరైన సివిల్ వర్క్స్, పెండింగ్ వర్క్స్, ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో తాగు నీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మతు మొదలగు పనులపై పూర్తి నివేదికలు రెండు రోజుల్లో సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ వీడియో సమావేశంలో సిడిపిఓ స్వాతి, డిసిపిఓ ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ కళాక్షేత్రం పనుల్లో వేగం పెంచండి

కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే

క్షేత్రస్థాయిలో కాళోజీ కళాక్షేత్రం ఐఆర్ఆర్ పనుల పరిశీలన

నవతెలంగాణ-వరంగల్



కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. మంగళవారం కాళోజి కళాక్షేత్రంతో పాటు ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) పనులను కూడా వైస్ చైర్మన్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ కళా క్షేత్రం నిర్మాణ పనులు 80 శాతం పూర్తి కావడం జరిగిందని, మిగతా ఫినిషింగ్ పనులను ఆగస్టు 31 లోగా పూర్తి చేయాలని అన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు ఇప్పటికే 70 శాతం పూర్తి కావడం జరిగిందని, మిగతా వివాదంలో ఉన్న స్థలాలను త్వరగా పరిష్కరించి ఐఆర్ఆర్ ప్యాచ్ వర్క్ పనులను నిర్దిష్ట గడువు లోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కుడా సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీంరావ్ తదితరులు పాల్గొన్నారు.





తెలుగులో ప్రమాణం చేసిన ఎంపీలు కడియం కావ్య, పోరిక బలరాంనాయక్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

18వ లోక్‌సభకు ఎన్నికైన వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్‌లు తెలుగులో ప్రమాణం చేశారు. మంగళవారం లోక్‌సభలో వీరితో ప్రొటెం స్పీకర్ ప్రమాణం చేయించారు. ఎంపి డాక్టర్ కడియం కావ్య ప్రమాణ స్వీకారం చేశాక 'జై భద్రకాళి', 'జై తెలంగాణ', 'సేవ్ కాన్‌స్టిట్యూషన్' అని నినాదాలు చేశారు. ఎంపి పోరిక బలరాంనాయక్ 'జై తెలంగాణ', 'జై తుల్జా భవాని' అంటూ నినదించారు.

మార్కెట్‌లో పునరుద్ధరణ పనులను పరిశీలన

నవతెలంగాణ- నెక్కొండ

నెక్కొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ను మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కార్యదర్శి కష్ణ మీనన్,మార్కెటింగ్ డిఈ ఎల్లేష్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. మార్కెట్‌లో కనీస సౌకర్యాల కల్పన, మరమ్మత్తు పనులను పరిశీలించారు. ప్రధాన రహదారి వెంట నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, ప్రధాన గేటు వద్ద మరమత్తు పనులను చేపట్టాలని పరిశీలించినట్లు చైర్మన్ తెలిపారు. మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో రైతులు ధాన్యాన్ని ఆరబెట్టడానికి నూతన ప్లాట్‌ఫారం ఏర్పాటు, రైతుల విశ్రాంతిభవన నిర్మాణం, మార్కెట్ యార్డు ప్రధాన కార్యాలయంలో ఆధునీకరణ పనులు గోదాం మరమ్మతులు చేపట్టాలని డీఈ దృష్టికి తీసుకెళ్లినట్లు మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి తెలిపారు.



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఏఎస్పీ మహేష్ గీతే బాబాసాహెబ్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏటూర్‌నాగారం ఏఎస్‌పి మహేష్ గీతే బాబాసాహెబ్ అన్నారు. ఏటూరు నాగారం మండలంలోని గోగుపల్లి గ్రామంలో మంగళవారం స్థానిక ఎస్సై ఎస్కే తాజుద్దీన్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులు కొత్త నెంబర్ల నుంచి ఫోన్ చేసి మొబైల్ నెంబర్ ఓటీపీ, ఆధార్ కార్డు, ఇతర వ్యక్తిగత వివరాలు అడిగితేచెప్పొద్దన్నారు. అనుమానిత సైబర్ నేరాలకు సంబంధించిన ఫోన్స్ కాల్స్ వస్తే పోలిస్ శాఖ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏజన్సీ చట్టాలకు విరుద్ధంగా పట్టాలు

నవతెలంగాణ-వెంకటాపురం

ఏజన్సీ చట్టాలకు విరుద్ధంగా మైదాన ప్రాంతాల నుంచి వలస వచ్చిన గిరిజనేతరుల భూములకు పట్టాలు ఎలా చేస్తారని రెవెన్యూ శాఖ తీరుపై అధివాసీ సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మండిపడ్డారు. మంగళవారం ఆలుబాక గ్రామపంచా యతీలో ఆదివాసి భూ సమస్యలపై ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆలుబాక(జడ్) సర్వేనెంబర్ 14 ప్రభుత్వ భూమిని ఏజెన్సీ ప్రాంత 1/70 చట్టానికి విరుద్ధంగా 1972లో ఆలుబాక గ్రామానికి మైదాన ప్రాంతం నుంచి ఏజెన్సీ ప్రాంతానికి వచ్చిన వలస గిరిజనేతరులకు ఎలా పట్టా చేశారని ప్రశ్నించారు. వెంకటాపురం మండలం ప్రభుత్వ భూములను కబ్జా చేసి రెవెన్యూ ఉద్యోగి సహాయంతో రికార్డులను తారుమారు చేస్తూ ప్రభుత్వ భూములను గిరిజనేతరులకు అక్రమ పట్టాలు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు ఆధీనంలో ఉన్న వెంకటాపురం మండలం ఆలుబాక(జెడ్) సర్వేనెంబర్ 14/2 భూములను సైతం అక్రమంగా పట్టా చేసు కున్నారని మండిపడ్డారు. వెంకటాపురం మండలంలో రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకుల అండదండలతో,పలుకుబడితో ఏజెన్సీ ప్రాంత చట్టాలకు విరుద్ధంగా పట్టాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కంతి నేత్రానంద్ కుమార్, మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, తుర్సచంటి, సాంబశివరావు, లక్ష్మణ్, తాటి రాజు, తాటి నాగేంద్ర, కాక గోవింద్, సమ్మయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయొద్దు

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణి నీ

నవతెలంగాణ - ములుగు

' అక్రమ పదోన్నతులు రద్దు చేయాలి' శీర్షికతో వచ్చిన కథనంలో వాస్తవాలు లేవని, అక్రమంగా పదోన్నతులు జరగాయనడంలో నిజం లేదని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు. మంగళవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. పదోన్నతుల ప్రక్రియలో సీనియారిటీ జాబితాను పంపించడం వరకు మాత్రమే జిల్లా విద్యాశాఖ అధికారి పరిధిలో ఉంటుందని అన్నారు. పదోన్నతులు, ప్లేస్ అలాట్మెంట్ అనేది రాష్ట్ర శాఖ కార్యాలయం నుండి టీఎస్ ఆన్లైన్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అసత్యాలు ప్రచారం చేయకూడదని కోరారు.

ఎస్ఆర్ ప్రైవేటు ఐటిఐ అనుమతిని రద్దు చేయాలి: ఎస్ఎఫ్ఐ

కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణంలో ప్రభుత్వ నిబధనలకు విరుద్ధంగా రేకుల షెడ్డులో నిర్వహిస్తున్న ఎస్ ఆర్ ప్రైవేట్ ఐటిఐ అనుమతిని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుమ మాట్లాడుతూ ఐటిఐ ని రేకుల షెడ్డులో నిర్వహించడమే కాకుండా నిబంధన మేరకు ల్యాబులు, సరిపడ అధ్యాపకులు సిబ్బందిన లేకుండానే అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. నిబంధనలు పాటించని ఐటిఐ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ నాయకులు ఆర్య, సాయి కుమార్ తదితరలు పాల్గొన్నారు.

జనగామ వార్తలు

కేవీపీఎస్ సామాజిక శిక్షణ తరగతులు జయప్రదం చేయాలి

నవతెలంగాణ-జనగామ

జూలై 3 4 వ తేదీలలో స్థానిక పూసల భవనంలో నిర్వహించు కేవీపీఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్ కోరారు. మంగళవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సామాజిక శిక్షణా తరగతులకు సంబంధించిన ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తుటి దేవదానం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బొట్ల శేఖర్ హాజరై మాట్లాడుతూో జూలై 3,4 తేదీలలో నిర్వహించచే సామాజిక శిక్షణా తరగతులు ఎంతో ఉపయోగపడతాయని ఈ శిక్షణా తరగతులకు సామాజిక సంఘాల నాయకులను, ప్రజా సంఘాల, కెవిపిఎస్ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, నాయకులు గడ్డం యాదగిరి, మహిళా నాయకురాలు ఎండి అతియా బేగం, మచ్చసంధ్యా, ఎస్ఎఫ్ఐ నాయకురాలు సుమా తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం. మందుల పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం కేంద్రంలోని గ్రామ పంచాయతీలో ఉచిత మెడికల్ క్యాంపు మంగళవారం మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి ఎండీ (ఛైర్మెన్) ఆదేశాలతో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించారు.ఈ క్యాంప్ కి ముఖ్య అతిథులుగా ఎంపిటిసి భిక్షపతి చేతులు మీదుగా ప్రారంభిస్తారు. ఈ క్యాంపులో ఉచిత బీపీ, షుగర్, పరీక్షలు నిర్వహించి వారికి సంబంధించిన మందులను పంపిణీచేశారు. ఈ క్యాంపులో 260 మంది పేషెంట్లకు ఉచితంగా బీపీ షుగర్ తో పాటు దగ్గు జలుబు కీళ్ల నొప్పులు బలానికి అల్సర్ అల్సర్ కి అన్ని రకాల మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు మౌనిక, శ్రావ్య నర్స్ సరిత,భాగ్య ఫార్మసీ భారత్ క్యాంప్ ఇన్‌ఛార్జ్ ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు జడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని చీటురు గ్రామానికి చెందిన నోముల ఐలయ్య అనారోగ్యంతో మం ణించారు. మం గళవారం వారి భౌతిక కాయానికి జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు.... అనంతరం ఇటీవలే అనారోగ్య కారణంగా చనిపోయిన కాసోజు సతీష్ (40) , పసుల వెంకటమ్మ కుటుంబాలను పరామర్శించారు.. వారితో పాటుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లురి నరసింహులు (శివ), కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర నాయకులు కీసర దిలీప్ రెడ్డి , జిల్లా బీసీ సెల్ ఛైర్మన్ లొక్కుట్ల ప్రవీణ్ , మాజీ సర్పంచ్ అయిల మల్లేష్ , మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు , గ్రామశాఖ అధ్యక్షులు నకీర్త మల్లయ్య , ఉప సర్పంచ్ బర్ల గణేష్ , అబ్బాస్ , ఎర్ర ఎల్లయ్య , ఎర్ర మల్లయ్య , బండారి ప్రభాకర్ , మహేందర్ రెడ్డి , ఎర్ర ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

జీరో సర్వీస్ తో కూడిన బదిలీలు చేపట్టాలి

ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ

ప్రిన్సిపల్ సెక్రటరికి వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-తొర్రూరు



అధ్యాపకులకు జీరో సర్వీస్ తో కూడిన బదిలీలు చేపట్టాలని ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బరిగెల నారాయణ కోరారు. ఈ మేరకు తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, ఎస్సీ, ఎస్టీ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి. నారాయణ నేతృత్వంలో మంగళవారం హైదరాబాదులోని ఉన్నత విద్యా విభాగం కార్యాలయంలో ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం కు వినతి పత్రం సమర్పించారు. అధ్యాపకుల సమస్యలను సెక్రటరీ దష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.... మాధ్యమిక విద్యలో విద్యార్థులు రాణించేలా కషి చేయడంలో అధ్యాపకుల పాత్ర ఎనలేనిదని తెలిపారు. కుటుంబాలకు దూరంగా ఏళ్లుగా అధ్యాపకులు ఒకే ప్రాంతంలో పనిచేస్తున్నారని, వారికి బదిలీ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పలువురు అధ్యాపకులు అనారోగ్య సమస్యలతో సుదూర ప్రాంతాలకు ప్రయాణించడం ఇబ్బందికరంగా మారిందన్నారు. బదిలీలు చేపట్టి అధ్యాపకులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి రవి, అసోసియేట్ ప్రెసిడెంట్ విష్ణు , ప్రతినిధులు రాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ప్రమోషన్‌ను రద్దు చేయాలి

ఉపాధ్యాయ సంఘ పోరాట కమిటీ బాధ్యులు కడారి బొగేశ్వర్

నవతెలంగాణ-వరంగల్

అక్రమ ప్రమోషన్ సు రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘ పోరాట కమిటీ బాధ్యులు కడారి భోగేశ్వర్ అన్నారు.వరంగల్ జిల్లా డిఈఓ వాసంతి కి ఉపాద్యాయ సంఘ కమిటీ ఆధ్వర్యంలో మంగళ వారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో జరిగిన ఉపా ధ్యాయుల ప్రమోషన్ కౌన్సిలింగ్ నందు లోకల్ బాడీ యాజమాన్యంలో ఎస్ఏ హిందీ ప్రమోషన్ లో అర్హతలు లేకున్నా దొడ్డి దారిలో పదోన్నతి పొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పర్వతగిరి నందు ఒక ఉపాధ్యాయురా లు జాయిన్ అయ్యారు. సదరు ఉపాధ్యాయు రాలు తన అర్హతకు సంబంధించిన ధ్రువపత్రాలను సంబంధిత వెరిఫికేషన్ అథా రిటీకి సమర్పించి నందున వారిని ప్రమోషన్ సీనియార్టీ లీస్ట్ నందు జిల్లా విద్యాశాఖ అధికారి వరంగల్ తొలగిం చారని తెలిపారు.18 జూన్ 2024 జిల్లా విద్యాశాఖ అధి కారి ఇచ్చిన ప్రమోషన్ ఉత్తర్వుల్లో సదరు ఉపా ధ్యాయునికి హిందీ ప్రమోషన్ ఇవ్వలేదు. కానీ ప్రమోషన్ కౌన్సె లింగ్ అనంతరము నేరుగా సదరు ఉపాధ్యాయు రాలికి అర్హతలు లేవని ఆరోపణలు ఉన్నాయని వెరిఫికేషన్ కు హాజరు కాకున్నా అక్రమంగా ప్ర మోషన్ ఇచ్చారు. ఇట్టి ప్రమోషన్ విషయమై స దరు ఉపాధ్యాయురాలు అర్హతపై పూర్తి విచా రణ జరిపి అక్రమ ప్రమోషన్ రద్దు చేయాలని యు ఎస్పిసి వరంగల్ జిల్లా శాఖ కలెక్టర్ వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ పోరాట కమిటీ తాటికాయల కుమార్, ఆకుల గోవిందరావు,సృజన ప్రసాద్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టిలో మాణిక్యం.. గుగులోత్ చరణ్

జేఈఈలో ఆలిండియా268 వ ర్యాంక్

నవతెలంగాణ-నెల్లికుదురు



జె ఇ ఇ లో ఆల్ ఇండియా 268ర్యాంకు సాధించి గుగులోతు చరణ్ మట్టిలో మాణిక్యం అనిపించుకున్నాడు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదుర్ మండలం, తారసింగ్ బావి, భీమానాయక్ తండ చెందిన గుగులోతు చరణ్ అమ్మ నాన్న లు గుగులోతు వెంకన్న నాయక్ లలిత ఇద్దరు సంతానం చరణ్ పెద్దవాడు వీరిది మధ్యతరగతి కుటుంబం 10వ తరగతి వరకుహైదరాబాద్ సెయింట్ థెరిస్సా క్రిస్టియన్ చారిటీ స్కూల్ . ఇంటర్మీడియట్ నారాయణ కాలేజీ లో ఎంపీసీ విభాగంలో అభ్యసించారు. 2024 సవంత్సరానికిగాను నిర్వహించిన అఖిల భారత జె ఈ ఈ అడ్వాన్స్ ప్రవేశపరీక్షలో ఎస్టి కేటగిరీ విభాగంలో ఆలిండియా 268 ర్యాంక్ సాధించి. భారత దేశంలో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి) లో అగ్రస్థానంలో వున్న ఐఐటి మద్రాస్ లో సీటు సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. ఈరోజు సీటు కన్ఫర్మ్ అయిన సమాచారం ఐ ఐ టి మద్రాస్ సీటు నిర్ధారణ విభాగం ద్వారా తెలియడం తో సంతొషం వ్యక్త పరిచారు. దీనికోసం ఇంటర్మీడియట్ పరీక్ష తోపాటు, జె ఈ ఈ అడ్వాన్స్ కోసం రోజుకు 12 గంటలు శ్రమించి గతసవంత్సరంలో నిర్వహించిన పరీక్ష పత్రాల విశ్లేషణ వలన మరియు తండ్రి, గురువుల ప్రోత్సాహం సాధ్యమైంది అని తెలియచేశారు. మారుమూల గిరిజన తండా నుండి ఐఐటీ మద్రాస్ లో అభ్యసించే అవకాశం రావడం సంతోషంగా వుంది అన్నాను. కనుక ఇతరం యువకులకు నేను ఇచ్చే సలహా ఒక లక్ష్యంతో కష్టపడి చదివితే ఏదైనా సాధ్యం ఆని తెలియ చేసారు.

ఎఐకేఎంఎస్ జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

అఖిల భారత రైతుకుల సంఘం (ఏఐకేఎంఎస్) మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల26న మహబూబాబాద్ లో జరుగు ఏఐకేఎంఎస్ జిల్లా జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని పోస్టరును. అవిస్కరించారు. ఈసందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో , దేశంలో రైతుల పట్ల ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విదానాలను తిప్పికోట్టాలని,రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని సకాలంలో రైతులకు నాణ్యమైన విత్తనాలను సబ్సిడీ తోసరఫరా చేయాలని నకిలీ విత్తనాలను అమ్మే షాపును సీజ్ చేసి డీలర్ షిప్ ను రద్దు చేయాలని నకిలీ పురుగుల మందు లు విత్తనాలు అమ్మిన షాపుల పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని షాపుల పైన సంబంధిత వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు బట్ట మేకల రాజు, మిట్ట గడుపుల వెంకన్న, బండి రాజు, శ్రీను, కిషన్, తదితరులు పాల్గొన్నారు.